quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక www.quicktodaynews.com

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 212 | గురువారం, ఏప్రిల్ 25 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## మోడీ, కెసిఆర్ ఇద్దరూ

# తోడుదొంగలు

- తెలంగాణను ఢిల్లీలో తాకట్టు పెట్టిన కెసిఆర్
- రైతుల ఉసురు పోసుకున్న ప్రధాని మోడీ
- వరంగల్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డు
- అంతర్జాతీయ ఎయిర్ పోర్టును నిర్మిస్తాం
- కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి
- వరంగల్ సభలో సిఎం రేవంత్ రెడ్డి పిలుపు



**హన్మకొండ, క్విక్ టుడే న్యూస్ :** ప్రధాని మోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోదీ, కేసీఆర్ తోడు దొంగలని విమర్శించారు. మేడిగడ్డ మేడిపండు అయ్యింది.. సుందిళ్ల సున్నం పెట్టిందని ఆరోపించారు. ప్రధాని మోదీపై హర్యానా రైతులు యుద్ధం ప్రకటించారని రేవంత్ గుర్తుచేశారు. కడియం శ్రీహరిని, కావ్యను కాంగ్రెస్ పార్టీలోకి తానే ఆహ్వానించానని రేవంత్ రెడ్డి సభాముఖంగా ప్రకటించారు. చదువుకున్న కడియం కావ్యను అభ్యర్థిగా ప్రకటించానని స్పష్టం చేశారు. హన్మకొండలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణకు రెండో రాజధానిగా వరంగల్ కు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. వరంగల్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డుతోపాటు అంతర్జాతీయ ఎయిర్ పోర్టును నిర్మిస్తామని హామీనిచ్చారు. హైదరాబాద్ తోపాటు వరంగల్ ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. మడికొండలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కడియం శ్రీహరి దగ్గర కోట్ల రూపాయలు చూసి ఎంపీ టికెట్ ఇవ్వలేదు.. ఆయన నిజాయితీని చూసి ఇచ్చామన్నారు. మీ బిడ్డ కడియం కావ్యను ఆశీర్వదించి.. భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్టాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తోందన్నారు. వరంగల్ పట్టణాన్ని సుందరంగా అభివృద్ధి చేస్తాం. వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తాం. కాకతీయ యూనివర్సిటీని ప్రక్షాళన చేస్తాం. యూనివర్సిటీకి త్వరలోనే కొత్త వైస్ చాన్సలర్ ను నియమిస్తాం. వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ ను తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తాం. కల్వకుంట్ల ఫ్యామిలీ నుంచి తెలంగాణకు విముక్తి కల్పించాలని అన్నారు. కేసీఆర్ చర్చకు అసెంబ్లీకి రమ్మంటే.. పారిపోతుండు. దమ్ముంటే కేసీఆర్ కాళేశ్వరంపై చర్చకు రావాలి. మేం కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో.. కాళేశ్వరం ఎలా ఉందో

మిగతా 2లో...

# మళ్లీ బాలికలదే పైచేయి

- తెలంగాణ ఇంటర్ ఫలితాలు వెల్లడి
- ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం ఉత్తీర్ణత




**హైదరాబాద్, క్విక్ టుడే న్యూస్ :** తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం ఉదయం 11 గంటలకు నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఇంటర్ ఫలితాలను వెల్లడించారు. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్స్‌కు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు మొత్తం 4.78 లక్షల విద్యార్థులు హాజరుకాగా.. 2.87 లక్షల మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ పరీక్షలకు మొత్తం 5.02 లక్షల మంది హజరవగా.. 3.22 లక్షల మంది పాసయ్యారు. ఎప్పటిలాగే ఈసారి కూడా బాలుర కంటే బాలికలదే పైచేయిగా ఉంది. బాలికల కేటగిరీలో ఫస్టియర్‌లో 68.35 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా.. బాలుర కేటగిరీలో కేవలం 51.5 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ బాలికల కేటగిరీలో

మిగతా 2లో...



## నేడు తెలంగాణకు

# అమిత్ షా రాక

- సిద్దిపేటలో ప్రచార సభ ఖరారు
- నెలాఖరులో ప్రధాని మోడీ పర్యటన

వివరాలు 2లో

## నేటితో ముగియనున్న

# నామినేషన్ల ఘట్టం

### జోరుగా నామినేషన్ల దాఖలు - ఉధృతంగా ప్రచార హోరు

**విజయవాడ, క్విక్ టుడే న్యూస్ :** సాధారణ ఎన్నికల్లో కీలకమైన నామినేషన్‌ల దాఖలు ఘట్టం గురువారంతో ముగియనుంది. ఈనెల 18నుంచి పక్రియ ప్రారంభమైంది. ఆదివారం మినహా మిగిలిన ఐదు రోజులు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. చివరి రెండు రోజులైన బుధ, గురువారాల్లో పెద్దసంఖ్యలో దాఖలు కానున్నాయి. వైసిపి, టీడీపీ,జనసేన, బిజెపి అభ్యర్థులు ఇప్పటికే భారీ ర్యాలీలు, సభలతో నామినేషన్లు వేశారు. చివరి రోజు కావడంతో కొందరు గురువారం నామినేషన్‌ల కార్యక్రమం నిర్వహించనున్నారు. మంగళవారం నాడు జనసేనాని పవన్ కళ్యాణ్అట్టహాసంగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా కూటమి పార్టీల కార్యకర్తలు, నాయకులతో భారీ ర్యాలీలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రచారం ముమ్మరంనామినేషన్‌ల దాఖలు ఘట్టం ముగింపు దశకు చేరుకోవడంతో ఆయా పార్టీలఅభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మరోవైపు వైసీపీ నుంచి పార్టీలోకి వచ్చే వారిని చేర్చుకోవడాన్ని ఉధృతం చేశారు. ఉదయం

మిగతా 2లో...

## అసమర్థుల చేతుల్లో

# రాష్ట్రం ఆగం

- కరెంట్, నీళ్లు ఇవ్వలేని దుస్థితి
- బిఆర్ఎస్ హయాంలో కరెంట్ కష్టాలు లేవు
- మిగులు విద్యుత్ ఉండేలా చేసిన ఘనత మాది
- రైతుబంధులో దగా.. రైతుబీమా ఉంటుందో.. ఊడుతుందో
- బిఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తేనే కొట్లాడగలుగుతాం
- మిర్యాలగూడ సభలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్



**నల్లగొండ, క్విక్ టుడే న్యూస్ :** తెలంగాణలో అసమర్థులు రాజ్యాన్ని ఏలుతున్నారని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ మండిపడ్డారు. అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామని ఓ మంత్రి అంటున్నారని.. రైతుల చెప్పులు ఇంకా గట్టిగా ఉంటాయని తాను మంత్రికి చెప్పనన్నారు. బీఆర్ఎస్ హయాంలో 24 గంటలు వచ్చిన కరెంట్ ఇప్పుడు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మిగులు విద్యుత్ ఉండేలా చేశామన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతుబంధులో దగా.. రైతుబీమా ఉంటుందో.. ఊడుతుందో తెలియదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు గెలిస్తే ప్రభుత్వం మెడలు వచ్చి 420 హామీలను అమలు చేయించేలా పోరాటం చేస్తామన్నారు. జైళ్లకు భయపడే వ్యక్తి తాను కాదన్నారు కేసీఆర్. తాను జైళ్లకు బయపడితే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. నల్గొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిప్పులు చెరిగాయి. బస్‌యాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం మిర్యాలగూడలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ రోజు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా

మిగతా 2లో...



## బిజెపిని వెన్నాడుతున్న ఓటమి భయం

- అందుకే రోజుకో అంశంతో గందరగోళం
- దేశాన్ని పదేళ్లుగా భ్రష్టు పట్టించారు
- ద్రవ్యోల్బణం, నిరుద్యోగంపై నిర్లక్ష్యం చేసిన మోడీ
- ఈ దేశం కోసం త్యాగం చేసిన కుటుంబం మాది
- వయనాడ్ ఎన్నికల ప్రచారంలో ప్రియాంక ఘాటు విమర్శలు

వివరాలు 2లో

## కేసీఆర్ పాలనలో తెలంగాణ

# అన్ని రంగాల్లో విధ్వంసం

- రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- అట్టహాసంగా కుందూరు రఘువీర్ రెడ్డి నామినేషన్
- కాంగ్రెస్ పార్టీ 14 సీట్లకు పైగా గెలుస్తుందని ధీమా
- నల్లగొండ స్థానాన్ని దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం



వివరాలు 2లో



## ఇండియా కూటమి

# ప్రధాని అభ్యర్థి ఎవరో

- ఏడాదికొకరిని నియమించే యోచన
- మధ్యప్రదేశ్ ప్రచారంలో మోడీ ఎద్దేవా

వివరాలు 2లో

## కులగణన హామీపై

# బిజెపిలో భయం

- ఆర్థిక అసమానతలు గుర్తించడానికే సర్వే
- కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సతకం దీనిపైనేనని వ్యాఖ్య
- ఢిల్లీలో జరిగిన సదస్సులో రాహుల్ స్పష్టీకరణ



వివరాలు 2లో

(మొదటి పేజీ తరువాయి)

## మోడీ, కెసిఆర్ ఇద్దరూ తోడుదొంగలు

చర్చిద్దాం అన్నారు. మామా అల్లుళ్లు తోక తెగిన బల్లుల్లా ఎగిసిపడుతున్నారు. మోడీ, కేసీఆర్ నాణానికి బొమ్మ, బొరుసు లాంటి వారని రేవంత్ విమర్శించారు. ఇద్దరు కలిసి తెలంగాణకు అన్యాయం చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఢిల్లీలో తాకట్టుపెట్టారు. మోదీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నాడు.. పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడని ప్రశ్నించారు. మోదీ యువతతోపాటు రైతులను మోసం చేశాడు నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టాలని చూశాడు. దేశ సరిహద్దులో రైతులు పోరాటం చేసి మోదీ మెడలు వంచారు. రైతుల ఆదాయం పెంచుతామని చెప్పి.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనలేదు కాజీపేటకు సోనియా కోచ్ ఫ్యాక్టరీ ఇస్తే.. మోదీ మహారాష్ట్రకు తరలించుకుపోయాడు. మోదీ దేన్నీ వదలలేదు.. అన్నింటిపై పన్నులు వేశారు. బీజేపీ వాళ్లకు మత పిచ్చి పట్టుకుంది. అభివృద్ధిపై మాట్లాడకుండా బీజేపీ వాళ్లు.. మత చిచ్చు పెట్టి మూడోసారి గెలవాలని చూస్తున్నారు. వరంగల్ లో రెండు ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలవాలని, అందుకు మీరంతా సిద్ధమా అని అడిగారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు వెల్లడి

72.53 శాతం మంది ఉత్తీర్ణులు కాగా.. బాలుర కేటగిరీలో 56.1 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఇక జిల్లాల వారీగా చూసుకుంటే ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా 71.7 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో ఉండగా.. మేడ్చల్ జిల్లా 71.58 శాత ఉత్తీర్ణతతో ద్వితీయ స్థానంలో, ములుగు జిల్లా 70.01 శాతం ఉత్తీర్ణతతో తృతీయ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా సెకండ్ ఇయర్ ఫలితాల్లో 82.95 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లాకు ప్రథమ స్థానం, 79.31 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ జిల్లాకు ద్వితీయ స్థానం, 77.63 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లాకు తృతీయ స్థానం దక్కాయి.

## నేటితో ముగియనున్న నామినేషన్ల ఘట్టం

నుంచి రాత్రి వరకు ఊరూరా పర్యటిస్తున్నారు. నామినేషన్‌ల ర్యాలీ, సభల ఏర్పా ట్లు చేసుకొంటూనే మరోవైపు పార్టీలో చేరేవారిని స్వాగ తించి చేర్చుకోవడంలో బిజీగా ఉన్నారు.
అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ టీడీపీలోకి భారీగా వైసీపీ నుంచి నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారు. నిత్యం ప్రతి నియోజకవర్గంలో మండల స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు వైసీపీలో క్రియాశీలకంగా పనిచేసే అనేకమంది వచ్చి సైకిలెక్కుతుండటంతో ఇటు టీడీపీ అభ్యర్థులు, అటు కేడర్‌లో ఉత్సాహం కనిపిస్తోంది.

## నేడు తెలంగాణకు అమిత్ షా రాక

**న్యూఢిల్లీ,ఏప్రిల్24:** పార్లమెంట్ ఎన్నికలపై కమలం పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టింది. తెలంగాణ లో బీజేపీ అగ్రనేతలు రసగా పర్యటించనున్నారు. ఈ క్రమంలో గురువారం కేంద్ర మంత్రి అమిత్ షా వస్తున్నారు. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు సిద్ధిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా ఆయన ప్రచారం చేయనున్నారు. కాగా తెలంగాణలో ఐదు బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా పాల్గొననున్నారు.గురువారం కేంద్ర మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటనకు వస్తున్నారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. గురు, శుక్రవారాలు బన్సల్ తెలంగాణలో పర్యటిస్తారని పెద్ద సభలు, సమావేశాల కంటే డోర్ టు డోర్ ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మే నెల 13వ తేదీ వరకు నిర్మాణాత్మకంగా ప్రచారం సాగుతుందని చెప్పారు.ఎన్నిలకు కేవలం రెండు వారాలు ఉండడంతో బీజేపీ హైకమాండ్ తెలంగాణపై దృష్టి పెట్టింది. వరుసగా పార్టీ అగ్రనేతలు రాష్ట్రంలో పర్యటించనున్నారు. వారానికి మూడు లేదా నాలుగు సభలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం కేంద్రమంత్రి అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు. సిద్ధిపేటలో జరగనున్న భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొని ప్రసంగిస్తారు.అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారయ్యింది. ఈనెల 30, మే 3, 4 తేదీలలో మోదీ పర్యటించనున్నారు. ఈనెల 30న హైదరాబాద్‌లోని వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం కానున్నారు. మే 4వ తేదీన నారాయణ పేట్, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాల్లో బహిరంగ సభల్లో పాల్గొననున్నారు.
ఎన్నిలకు కేవలం రెండు వారాలు ఉండడంతో బీజేపీ హైకమాండ్ తెలంగాణపై దృష్టి పెట్టింది. వరుసగా పార్టీ అగ్రనేతలు రాష్ట్రంలో పర్యటించనున్నారు. వారానికి మూడు లేదా నాలుగు సభలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

## అసమర్థుల చేతుల్లో రాష్ట్రం ఆగం

మళ్లీ మీ దర్శనానికి రావడం జరిగింది. ఏం జరుగుతుంది ఈ రాష్ట్రంలో. నాలుగైదు నెలల కిందట ధీమాగా ఉన్న రైతు ఈ రోజు దిగాలుపడి చాలా బాధలో ఉన్నాడు. ఆ నాడు నేను నీళ్ల కోసం, నిధుల కోసం, కరెంటు కోసం, మన ప్రజల కోసం ఉద్యమిస్తే.. 15 సంవత్సరాల పోరాటం తర్వాత బ్రహ్మాండంగా మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం' అన్నారు. ఆ నాటి నుంచి ఈనాటి వరకు మన పోరాటం నీళ్లు. తెలంగాణ బతుకే నీళ్లపై పోరాటం. ఈ జిల్లాల్లో మంత్రులున్నారు. ఇరిగేషన్ మినిస్టర్ స్వయంగా ఇక్కడ ఉన్నడు. వీళ్లు దద్దమ్మల్లా పోయి నాగార్జునసాగర్ కట్టపై కేంద్రానికి, కేఆర్ఎంబీకి అప్పగించారు. మీరంతా కళ్లారా చూశారు. మీ అందరినీ నేను ఒకటే కోరుతున్నా. 1956 నుంచి ఈ నాటి వరకు మనకు శత్రువే కాంగ్రెస్ పార్టీ. 56వ సంవత్సరంలో ఏపీలో కలిపి 58 సంవత్సరాలు అనేక రకాలుగా గోసపెట్టిందే కాంగ్రెస్ పార్టీ. మొన్న ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చింది. నోటికి మొక్కాలి అన్ని హామీలు ఇచ్చారు. 420 హామీలు ఇచ్చి.. సక్కగా ఉన్న తెలంగాణలో ఉడుముల్లా సొచ్చి మనకు అవస్థలు తెచ్చిపెడుతున్నారు. రైతుబంధు కావాలని రైతులు అడిగితే చెప్పుతోని కొడుతా అని ఒక మంత్రి మాట్లాడుతున్నడు. చెప్పులు మీకే లేవు రైతులకు కూడా ఉంటయ్, వాళ్ల చెప్పులు చాలా బందబస్తుగా ఉంటయ్ అని నేను చెప్పిన' అంటూ గుర్తు చేశారు కేసీఆర్. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో 18 పంటలకు ఏమాత్రం వెనుకాముందు కాకుండా బ్రహ్మాండంగా సాగర్ ఆయకట్టంతా నీళ్లిచ్చి బంగారు పంటలు పండించాం. ఇవాళ ఈ రోజు ఏమైంది? సాగర్‌లో నీళు ఉండే.. ఇవ్వగలిగే అవకాశం ఉండే. ఈ దద్దమ్మలకు దమ్ములేక.. ప్రాజెక్టును తీసుకుపోయి కేఆర్ఎంబీ చేతులో పెట్టి పంటలన్నీ ఎండబెట్టారు. తెలంగాణ వచ్చిన తర్వాత పంటలు ఎండినయంటే ఇదే మొదటిసారి. రైతుబంధులో ధగా.. రైతుబీమా ఉంటదో ఊడుతదో తెలియదు. బ్రహ్మాండంగా కేసీఆర్ ఉన్నన్ని రోజులు రెప్పపాటు పోని కరెంటు కటుక బంద్‌చేసినట్లే మాయమైంది. ఎక్కడికి పోయింది కరెంటు ? ఏమైంది కరెంటుకు ? వీళ్లు కొత్తగా గడ్డపారలు పట్టి తవ్వి పని చేయాల్సిన అవసరం లేకున్నా కేసీఆర్ తొమ్మిదేళ్లు ఇచ్చిన కరెంటును కూడా నడిపించలేని అసమర్థులు రాజ్యమేలుతున్నరు. కరెంటు ఎందుకు ఆగమవుతుంది' అంటూ రేవంత్ సర్కారును కేసీఆర్ ప్రశ్నించారు.ప్రజలను ఎందుకు బాధలుపెడుతున్నరు? మిగులు కరెంటు ఉండే పద్ధతిలో మేం చేశాం. ఆ మాత్రం మీకు చేయచేతనైతలేదా? సరఫరా జరిగిన కరెంటును అలాగే ఇవ్వచ్చు కదా? ఎందుకు ఇవ్వలేకపోతున్నారు ? మిషన్ భగీరథతో మంచినీళ్లు తెచ్చి అర్బన్ ఏరియాలో.. మున్సిపల్ ఏరియాలో అన్నివర్గాల పేదలకు దొరకాలని ఒక్కరూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చాం. ప్రతి ఇంట్లో నల్లా బిగించి ప్రతి ఇంటికీ నల్లా నీరందించాం. ఇవాళ మిషన్ భగీరథ ఎందుకు నడుపలేకపోతున్నరు. మీ తెలివితక్కువ తనం ఏందీ? దయచేసి ప్రజలు ఆలోచించాలి. ఆ నాడు నీళ్లకోసమే గోస. నాలుగైదు నెలలకే.. కేసీఆర్ పక్కకు జరుగంగనే ఎందుకు మాయమై పోయినయ్ ? ఎందుకు బాధపడుతున్నరు ? సమాధానం చెప్పాలి' అని డిమాండ్ చేశారు. ఈ జిల్లాలో ఉన్న మంత్రులు కేసీఆర్‌ను తిట్టడం ఒకటే పని. కేసీఆర్‌ను తిట్టాలి పబ్బం గడుపుకోవాలి తప్పా.. పంటలు ఎండబెట్టారు.. రైతుబంధు ఎగొట్టారు.. రైతుబంధు ఐదెకరాలు అని మాట్లాడుతున్నారు.

## ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి ఎవరో

### ఏడాదికొకరిని నియమించే యోచన
### - మధ్యప్రదేశ్ ప్రచారంలో మోడీ ఎద్దేవా

**భోపాల్,ఏప్రిల్24:** 'ఇండియా' కూటమి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరనేది తేలకపోవడంతో ఏడాదికి ఒకరిని ప్రధాన మంత్రి చేసే ఆలోచనలో ప్రస్తుతం విపక్ష కూటమి ఉన్నట్టు తెలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్ లోని బేతుల్‌లో బుధవారంనాడు ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడారు. ప్రధాని కుర్చీలో ఏడాదికో ప్రధానిని నిలపాలనే ఆలోచనలో ఇండియా కూటమి ఉన్నట్టు కథనాలు వస్తున్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో చేయాల్సిన పనులపై తాను కసరత్తు చేస్తుంటే, విపక్ష కూటమికి ప్రధాని అభ్యర్థిని కూడా ప్రకటించ లేకపోయిందన్నారు.ఇండియా' కూటమి ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరనేది దేశానికి తెలియాలి. మావైపు నుంచి పదేళ్ల ట్రాక్ రికార్డుతో మోదీ మీ ముందే ఉన్నారు. విపక్షాలు పీఎం ఫేస్ కోసం వెతికి ఒక్కరినీ ఎంచుకోలేకపోయాయి. ఏడాదికో ఒకరిని ప్రధానిని చేసే ఆలోచన జరుగుతోందని మీడియాలో ఇప్పుడు కథనాలు వస్తున్నాయి.
అంటే ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు అవుతారు. అప్పుడు దేశానికి ఏం జరుగుతుంది?' అని మోదీ ప్రశ్నించారు. 'ఇండియా' కూటమి పీఎం ఫార్ములాపై మోదీ మరింత లోతుగా మాట్లాడుతూ, ఏడాదికో ప్రధాని ఫార్ములా అంటే ప్రధాని కుర్చీని వేలానికి పెట్టడమే అవుతుందన్నారు. 'ఒక వ్యక్తి కుర్చీలో కూర్చుంటారు. ఆయన ఏడాది పదవీకాలం పూర్తయ్యేంత వరకూతగ్గిన నలుగురు వేచిచూస్తుంటారు. ఇది చాలా భయానక ప్రతిపాదన. దేశాన్ని ధ్వంసం చేస్తుంది. ఇందువల్ల మీ స్వప్నాలు చెల్లాచెదురవుతాయని ర్యాలీకి హాజరైన ప్రజానీకాన్ని ఉద్దేశించి మోదీ అన్నారు. ఈనెల 26వ తేదీన లోక్‌సభ ఎన్నికల రెండో విడత పోలింగ్ జరుగనుంది. బుధవారం సాయంత్రంతో ఈ విడత పోలింగ్ ప్రచారానికి తెరపడింది.

## బిజెపిని వెన్నాడుతున్న ఓటమి భయం

### వయనాడ్ ఎన్నికల ప్రచారంలో ప్రియాంక ఘాటు విమర్శలు

**తిరువనంతపురం:** లోక్‌సభ ఎన్నికల ఫలితాలు తమకు అనుకూలంగా రావనే నిరాశానిస్పృహలు బీజేపీలో కనిపిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నేత ప్రియాంక గాంధీ అన్నారు. ఆ కారణంగానే ప్రజా సంక్షేమంతో ఏమాత్రం సంబంధంలేని రోజుకో అంశాన్ని ఆ పార్టీ నేతలు లేవనెత్తుతు న్నారని ప్రియాంక తప్పుపట్టారు. ప్రజలకు అబద్దాలు చెప్పడం, తప్పుదారిపట్టించడం, వారిని భయపెట్టడం వంటి స్థాయికి బీజేపీ నేతలు దిగజారారని విమర్శించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ సీనియర్ నేతలపై ప్రియాంక గాంధీ మండిపడ్డారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి సమస్యలను పరిష్కరించడం, విద్య, ఆరోగ్య సౌకర్యాలు కల్పిండం వంటి అంశాలపై దృష్టి సారించి ఉంటే ఈరోజు వేదకలపై ఇతర అంశాలు ప్రస్తావించాల్సిన అవసరమే వచ్చేది కాదని ప్రియాంక అన్నారు. ఏప్రిల్ 19న జరిగిన తొలి విడత ఎన్నికలు తమకు అనుకూలం లేవని బీజేపీ నేతలు గ్రహించినందునే కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం, దాడులు సాగిస్తున్నారని విమర్శించారు. ప్రధానితో సహా బీజేపీ అగ్రనేతల ప్రవర్తన చూసినప్పుడు ఎన్నికలు తమకు అనూకూలంగా లేవని వారు గ్రహించినట్టు కనిపిస్తోంది. వారంతో నిరాశానిస్పృహలతో కనిపిస్తున్నారు. అందుకే అసంబద్ధమైన ప్రకటనలు చేస్తున్నారు. 10 ఏళ్లలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేసి ఉంటే ఈరోజు వేదకలపై అసంబద్ధమైన ప్రస్తావనలు వచ్చేవి కావు. ప్రతిరోజూ ఏదో ఒక కొత్త అంశాన్ని వారు ప్రస్తావిస్తున్నారు. అవేవీ ప్రజలకు ఉపయోగపడేవి కావు. ప్రజలకు అబద్దాలు చెప్పి, తప్పుదారి పట్టించి, భయపడ్డే స్థితికి దిగజారేవారు కాదు. ఎన్నికల ట్రెండ్స్ వారికి అనుకూలంగా లేనందునే ఇదంతా చేస్తున్నారు' అని ప్రియాంక అన్నారు. బీజేపీ చెబుతున్న విజన్ 2047ను ప్రియాంక నిలదీశారు. 'మీరు విజన్ 2047 అంటున్నారు. ఏమిటా విజన్? ఆ విజన్ సాకారం దిశగా గత పదేళ్లలో మీరు ఏం చేశారు? సామాన్య ప్రజానీకానికి సంబంధించి మీ విజన్ ఏమిటి? నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఏమి చేస్తున్నారు? ద్రవ్యోల్బణం మాటేమిటి?' అని ప్రియాంక ప్రశ్నించారు. ప్రియాంక గాంధీ తన సోదురుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తు?న్న వయనాడ్‌లో బుధవారంనాడు ఎన్నికల ప్రచారం సాగించారు.

## కులగణన హామీపై బిజెపిలో భయం

### ఢిల్లీలో జరిగిన సదస్సులె రాహుల్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్24:** కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన 'సామాజిక-ఆర్థిక సర్వే' హామీపై ఆ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ స్పష్టత ఇచ్చారు. దేశంలో ఎంతమందికి అన్యాయం జరిగిందనేది తెలుసుకునేందుకే సర్వే చేస్తామని తాము చెబుతున్నామని అన్నారు. సర్వే అనంతరం చర్యలు తీసుకుంటామని తాము చెప్పలేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో 'సంపద సర్వే' హామీ రాజకీయంగా దుమారం రేపుతోంది. ప్రజల సంపద, నగల్ని దోచుకుని అందరికీ పునఃపంపిణీ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో చెబుతోందంటూ ప్రధానమంత్రి మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు కూడా మోదీ విమర్శలకు దగ్గరగా ఉన్నాయనే అభిప్రాయానికి తావిచ్చింది. అమెరికాలో వారసత్వ పన్ను ఉందని, ఆ ప్రకారం ఒక వ్యక్తి మరణం తర్వాత ఆయన సంపదనలో సుమారు 45 శాతం మాత్రమే వారసులకు వెళ్తుందని, తక్కిన 55 శాతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని, ఇది తనకు న్యాయంగానే అనిపిస్తోందని పిట్రోడా వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో 'సంపద సర్వే' హామీపై కాంగ్రెస్ వివరణ ఇచ్చింది. ఢిల్లీలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణనకు ఎందుకు బీజేపీ వారు భయపడుతున్నారని ప్రశ్నించారు. సర్వేతో అసలు సమస్య ఎంటో, ఎక్కడుందో తెలుస్తుందని అన్నారు. తాము అధికారంలోకి రాగానే తొలి నిర్ణయం దీనిపైనే ఉంటుందన్నారు. సమాజంలో అన్యాయానికి గురవుతున్న 90 శాతం మందికి న్యాయం కల్పించడమే తమ ఉద్దేశమన్నారు. దేశంలో ఎంతమందికి అన్యాయం జరిగిందనేది తెలుసుకునేందుక సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణన ఉద్దేశమని చెప్పారు. దేశభక్తులమని చెప్పుకునే వారికి సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణన గురించి భయమెందుకని ప్రశ్నించారు. 70 ఏళ్ల తర్వాత చేపట్టనున్న కీలకమైన సర్వే ఇదని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో చూసి ప్రధానిలో ఆందోళన మొదలైందని చెప్పారు. 90 శాతం భారతీయులకు అన్యాయం జరిగిందని, దీన్ని సరిచేయాలని తాను చెప్పినప్పటి నుంచి ప్రధాని, బీజేపీ తనపై దాడి మొదలుపెట్టినట్టు చెప్పారు. కచ్చితంగా తమది (కాంగ్రెస్) రివల్యూషనరీ మేనిఫెస్టో అని రాహుల్ స్పష్టం చేశారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM
VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన

# విజన్ జూనియర్ కళాశాల

### - రాష్ట్రస్థాయిలో ర్యాంకులు, 100% ఉత్తీర్ణత







**మేడిపల్లి, క్విక్ టుడే న్యూస్ :**
బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ (బోడుప్పల్ ) మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ హైవే మెయిన్ రోడ్ లో ఉన్న విజన్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు విజయ దంక మ్రోగించారు. ఈమేరకు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా విజన్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు 100% ఉత్తీర్ణతతో పాటు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం విజన్ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు అలవాటుగా మారిందని కళాశాల డైరెక్టర్స్ సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి, భువన రిషిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన మా విద్యార్థిని విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ.. అటు ర్యాంకులతో పాటు 100% ఉత్తీర్ణత గత కొన్ని సంవత్సరాలుగా సాధించడం మాకు అలవాటుగా మారిందని, మా దగ్గర గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న రెగ్యులర్ అధ్యాపకుల బృందానికి, విద్యార్థిని విద్యార్థులకు, మాకు ఎల్లవేళల సహకరిస్తున్న మా పేరెంట్స్ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించిన హిమవర్షకు, 440కి గాను 420 మార్కులు సాధించిన శ్వేతా కుమారికి, 500 మార్కులకి గాను 474 మార్కులు సాధించిన వి చరణ్ కు, 1000 మార్కులకు గాను 969 మార్కులు సాధించిన వర్షా శర్మకు, 1000 మార్కులకు గాను 957 మార్కులు సాధించిన వి ఝాన్సీ కి ,1000 మార్కులకు గాను 961 మార్కులు సాధించిన ఎస్.కె ఫాతిమాకు ఇంకా 100% ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర, జిల్లా ,మండల స్థాయిలో ర్యాంకులు సాధించిన మా విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమాకాంత్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ దానయ్యతో అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు కలిసి హర్షం వ్యక్తం చేస్తూ కళాశాల ప్రాంగణంలో భారీ ఎత్తున టపాసులు పేల్చి సీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## కేసీఆర్ పాలనలో తెలంగాణ

# అన్ని రంగాల్లో విధ్వంసం

**రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
**అట్టహాసంగా కుందూరు రఘువీర్ రెడ్డి నామినేషన్**
**కాంగ్రెస్ పార్టీ 14 సీట్లకు పైగా గెలుస్తుందని ధీమా**
**నల్లగొండ స్థానాన్ని దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం**





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 24. (క్విక్ టుడే ) :**
నల్లగొండ పార్లమెంటు స్థానాన్ని దేశంలోని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని రాష్ట్ర రోడ్డు భవనాల శ్రీనివాస శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రం లో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేయుటకు, కుందూరు రఘువీర్ రెడ్డి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ వంద రోజుల పాలనలో చేసిన అభివృద్ధితో ఈ మెజార్టీ వస్తుందన్నారు. తెలంగాణను అన్ని రంగాలలో విద్యాసం చేసిన చరిత్ర కెసిఆర్ ది అని విమర్శించారు. నల్లగొండలో ఫ్లోరైడ్ ను తరిమేశానని కేసీఆర్ పచ్చి అబద్దాలు చెబుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు పైన తెలంగాణలో గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలలో ఐదు హామీలు నేటికీ అమలు చేశామన్నారు. తెలంగాణ కెసిఆర్ 10 సంవత్సర పాలనలో విధ్వంసానికి నోచుకున్నది అన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి 12వేల కోట్లతో ఎస్ఎల్బీసీ పూర్తి చేయడానికి కంకణం కట్టుకున్నాడని, నిధులు సైతం కేటాయించాడని, ఎన్నికల కోడ్ ఉన్నందున టెండర్లు పిలవలేకపోయారన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి ఆయనలోని ఎస్ఎల్బీసీని పూర్తిచేసుకుని నల్లగొండ జిల్లాను శేషశ్యాబలం చేస్తామన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నల్లగొండ జిల్లాలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అన్ని శాఖలు మంత్రి పదవులు అనుభవించిన పెద్దన్నగా పిలవబడే జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ర్యాలీలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరల శాఖ మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండలో టిఆర్ఎస్ బిజెపిలకు డిపాజిట్ దక్కదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజలకు 10 సంవత్సరాల్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఎస్ ఎల్ బి సి డి బ్రాహ్మణ ఇళ్లల్లో పాటు పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేస్తామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డికి భవిష్యత్తులో సీఎం అయ్యే అర్హత ఉందన్నారు. వెంకట్ రెడ్డికి సీఎం అర్హత ఉందంటూ భువనగిరిలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలతో తాను ఏకీభవిస్తున్నట్లు ఆయన చెప్పారు. వెంకట్ రెడ్డికి మంచి అవకాశాలు వస్తాయని కోమటిరెడ్డిని చూస్తే తనకు అసూయ కలుగుతుందన్నారు. కేంద్రం నుంచి 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మాణం, 280 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం, 400 కోట్లతో నల్లగొండ మున్సిపల్ అభివృద్ధిని చేస్తున్నారన్నారు. అనంతరం కలెక్టరేట్ చేరుకొని ఎంపీగా రఘువీరారెడ్డి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మాజి మంత్రివర్యులు కుందూరు జానా రెడ్డి , రాంరెడ్డి దామోదర్ రెడ్డి , శాసనసభ్యులు బాలు నాయక్ , బత్తుల లక్ష్మారెడ్డి , జయవీర్ రెడ్డి , డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్ , మద్దత్తు ప్రకటించిన సిపిఐ సిపిఎం నాయకులు జూలకంటి రంగారెడ్డి, పల్లా వెంకట్రెడ్డి , మధు రెడ్డి సుధాకర్ రెడ్డి, నెల్లికంటే సత్యం, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , వైస్ చైర్మన్ అబ్బగొని రమేష్ గౌడ్ , జడ్పీటీసీ లక్ష్మయ్య , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, కౌన్సిలర్ లు మహిళా నాయకురాలు సర్పంచ్ లు ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 6వ రోజు 22 మంది నామినేషన్లు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 24.(క్విక్ టుడే ) :** నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఆరవ రోజైన బుధవారం 13- నల్గొండ పార్లమెంట్ స్థానానికి మొత్తం (22) మంది అభ్యర్థులు (28) సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన వెల్లడించారు. పార్టీల వారీగా వివరాలు, బి ఆర్ ఎస్ పార్టీ తరపున కంచర్ల కృష్ణారెడ్డి (2)సెట్లు, బిజెపి తరపున నూకల నరసింహారెడ్డి (2) సెట్లు, బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తరపున (1)సెట్, కాంగ్రెస్ పార్టీ తరపున రఘువీర్ కుందూరు(3) సెట్లు, కాంగ్రెస్ పార్టీ తరపున కుందూరు జానారెడ్డి (2)సెట్లు,
%ఋూ%(ధర్మసమాజ్ పార్టీ) తరపున తలారి రాంబాబు (1)సెట్, %దీూ% (బహుజన్ సమాజ్ పార్టీ) తరపున విరిగినేని అంజయ్య (1) సెట్, తెలంగాణ సకల జనుల పార్టీ తరపున నందిపాటి జానయ్య (2) సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. నేషనల్ పీపుల్స్ పార్టీ తరపున చిలుక రామ్ బాబు(1) సెట్, స్వతంత్ర అభ్యర్థులుశిరసాల శ్రీనయ్య (1) సెట్, అఖిల్ సంపంగి (1)సెట్, పాలకూరి రమాదేవి (1) సెట్, పాలకూరి రవి (1) సెట్, గోలి సైదులు (1) సెట్, పోతుల యాదగిరి (1) సెట్, పోతుల ప్రార్ధన (1) సెట్, కుందారపు శ్రీకాంత్ (1) సెట్లు, గంగిరెడ్డి కోటిరెడ్డి (1) సెట్, నూనె సురేష్ (1) సెట్, షేక్ ఉస్మాన్ బాబా (1) సెట్, ధరావత్ మోతిలాల్ (1) సెట్, అంజన పల్లి రవి (1)సెట్ నామినేషన్లు దాఖలు చేశారు.నల్గొండ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందనకు,వీరు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

## ఇంటర్ ఫలితాలలో ఆల్ఫా ఆల్ టైం రికార్డ్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 24.(క్విక్ టుడే ) :** ఇంటర్మీడియట్ ఫలితాలలో ఆల్ఫా జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 1000 మార్కులకు గాను కోరెక్క క్రాంతి 9 7 7, నూకల ప్రియాంక 9 6 8, కోమండ్లపల్లి నవ్య 9 6 8, బైపీసీ విభాగంలో నోముల పల్లవి 9 6 9, సి ఈ సీ విభాగంలో రావుల దీపిక 96 6, హెచ్ఇసిలో నాజ్రా ఐమాన్ 932, ఎం పి హెచ్ డబ్ల్యు ఫిమేల్ ఒంటెపాక అమృత 967, ఎమ్మెల్సీ జనావత్ నరేష్ 9 3 8 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బైపీసీలో 440 మార్కులు గాను అనుబోతు అనూష 4 31, ఎంపీసీలో 470 మార్కుల గాను కందుల వైష్ణవి 468, ఎరుకల శ్రీ వల్లి 46 6, జేరిపోతుల శివ 4 6 5, ఎం ఇ సి లో 500 మార్కుల గాను మొహాద్ నౌమానుద్దీన్ 4 9 3, హెచ్ఈసిలో పే రుమల నిచ్చల 4 9 0. అలుగు ప్రసన్న 43 3, ఎం పి హెచ్ డబ్ల్యు ఫిమేల్ లో 500 మార్కుల గాను షేక్ అమీరా 4 79 ,దాసరి శివాని 479, ఎమ్మెల్సీ లో చిట్టి మల్ల ధనుషా 4 72, ఎల్ ఎం అండ్ డ్యూటీలో సుంకరి పూజిత 4 66 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థునులను కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బాధిని రవికుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా సంవత్స రంలో గత 32 సంవత్సరాలుగా నల్లగొండ జిల్లాలో తిరుగులోని విజయ బోరిచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఫలితాలలో ఆల్ఫా కళాశాల అగ్రగామిగా నల్లగొండ జిల్లాలోని నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. కార్పొరేట్ కళాశాలల చేత సాధ్యంగాన్ని ఫలితాలు గ్రామీణ ప్రాంత విద్యార్థులతో సుసాధ్యం చేసి నిరూపించిన ఏకైక కళాశాల ఆల్ఫా జూనియర్ కళాశాల అన్నారు. ఇంటర్మీడియట్ విద్యుత్ తో పాటు వివిధ పోటీ పరీక్షల్లో సైతం రాణించగలిగే విధంగా విద్యార్థులను సుశక్తులను చేసే సామర్థ్యం ఆల్ఫా విద్యాసంస్థలకే ఉందన్నారు. నేటి ఇంటర్మీడియట్ ఫలితాలలో అన్ని గ్రూపులలో అత్యంత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఆధ్యాక బృందం అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్. లింగస్వామి, ఎస్.యాదగిరి రాజు, వెంకన్న, ఎస్.శ్రీనివాస్,ఎం శాతవాహన చారి,సిహెచ్. శ్రీరాములు, భూపాల్,బి.శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో గీతాంజలి విద్యార్థుల ప్రభంజనం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 24. (క్విక్ టుడే) :**
ఇంటర్మీడియట్ ఫలితాలలో నల్గొండ పట్టణానికి చెందిన గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో డి శ్రావణి 992. జిల్లా ఫస్ట్. బైపీసీలో సిహెచ్ చంద్రిక 9 88 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో టీ గణేష్ 4 6 6, జి.అక్షయ 4 6 5, ఎస్ పవన్ కుమార్ 4 6 5, ప్రథమ సంవత్సరం బైపీసీలో పి.ఎల్లశ్రీ 434, జి ఉమామహేశ్వరి 433 మార్కులు సాధించి గీతాంజలి ని మరొకసారి అగ్రగామిగా నిలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ మల్లారెడ్డి డైరెక్టర్లు ఏ. విమోచన రెడ్డి కే రాజేందర్ రెడ్డి ఏ. జనార్దన్ రెడ్డి, ఆధ్యాపక బృందం అభినందించారు.

# అతివేగం అజాగ్రత్తగా వాహనాలు నడుపి ప్రమాదాలకు గురి కాకూడదు

**– రహదారుల మీద వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తప్పవు**
**– నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 24. (క్విక్ టుడే) :** వాహనదారులు అతివేగం అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని, వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని జిల్లా ఎస్పీ చందన దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు జరుగుతున్న ప్రమాదాలను చూస్తే రోడ్డుపై అడుగు పెడితే చాలు ప్రమాదం ఏ రూపంలో ముంచుకు వస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొన్నదని, చిన్న నిర్లక్ష్యం సైతం భారీ మూల్యానికి దారి తీస్తుందని సుఖవంతమైన ప్రయాణానికి, వేగంగా గమ్యస్థానానికి చేర్చే వాహనాలు ప్రాణాలను సైతం గాల్లో దీపాల్లా మార్చేస్తున్నాయని అన్నారు. ప్రమాదాల నివారణకు, ప్రమాదాల నుంచి ప్రాణాలతో బయట పడేందుకు ఏర్పాటు చేసిన సాంకేతిక, రక్షణ వ్యవస్థలను సైతం వాహన చోదకులు తేలిగ్గా తీసుకోవడంతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. డ్రంకెన్‌డ్రైవ్, అతివేగం, మొబైల్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించుట లాంటి సమయంలో రోడ్డు ప్రమాదం సంబవిస్తే అధిక ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఎండాకాలం సమయంలో బారి వాహనాలు నడిపే వాహనచోదకులు ఎక్కువ దూరం పోవాల్సి వచ్చినప్పుడు కొంత సమయం సేదా తీర్చుకొనేందుకు రహదారులకు మీద వాహనాలు నిలుపుతున్నారు అని,అలా నిలపడం వల్ల ప్రమాదాల జరుగుతున్నాయని, రోడ్డు మీద వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరాలని అన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో గౌతమి ప్రభంజనం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (క్విక్ టుడే ) :**
ఇంటర్మీడియట్ ఫలితాలలో నల్లగొండ గౌతమి విద్యాసంస్థలు ప్రభంజనం సృష్టించాయి. నల్లగొండ పట్టణంలోని గౌతమి విద్యాసంస్థలు విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి నల్లగొండ జిల్లాకే వన్నె తెచ్చారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను జి నమ్రత 9 9 2, షేక్ అఫ్రీన్ 9 9 2, అబ్దుల్ రెహమాన్ 9 9 0, ఎస్ సరస్వతి 9 9 0 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో 1000 మార్కులో గాను యాస్మిన్ 9 8 3, సిహెచ్ లక్ష్మీ ప్రసన్న 9 8 3, మహమ్మద్ ఉ జైర్ 983 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కుల గాను గోపీచంద్ 4 6 8, బి.అఖిల 4 6 8, సిహెచ్ యమునా 4 6 8,విశ్వనాధుల హేమచందర్ 4 6 8, ఎల్ శరణ్య శ్రీ 4 6 7,ర్ ఆర్.సింధు 4 6 7,టీ.కావ్య 4 6 7, ఆలీషా మోహరిన్ 4 6 7 బి ఆకాష్ 4 6 7 పి నాగరాజు 4 6 7 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో 440 మార్కుల గాను యాస తితిక్ష 437, బి పూజ 4 3 7, మాలీహత స్నిమ్ 436, ఎస్ భూమిక 435, తరుణం 535మార్కులు సాధించారు. గౌతమి కళాశాలలో నిర్వహించిన పరీక్షల వలన మరియు అధ్యాపకుల శిక్షణ వలన అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు ఆధ్యాత్మికులు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపకులు గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్లు కాసర్ల వెంకటరెడ్డి. చల్ల వెంకటరమణ. కొమ్మిడి రఘుపాల్ రెడ్డి, పుట్ట వెంకటరెడ్డిలు అభినందించారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**లయన్ సుగుణాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సుగుణాకర్ రెడ్డి**



**చెన్నూర్, ఏప్రిల్ 24. క్విక్ టుడే న్యూస్ :** ఈ నెల 28న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మాక్స్ కేర్ మరియు రాఘవేంద్ర పిల్లల ఆసుపత్రి వారి సహకారంతో చెన్నూరు పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సుగుణాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంపుకు సంభందించిన గోడ ప్రతులను మహేశ్వరి సమాజ్ నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సేవలు దాదాపు 210 దేశాలలో కొనసాగుతున్నాయని, చెన్నూరు పట్టణ కేంద్రంగా గత కొద్ది రోజుల క్రితం 350మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 28న నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపు సేవలు ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని, రానున్న రోజుల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందిస్తామని సుగుణాకర్ రెడ్డి అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ గర్మిళ్ల మంచిర్యాల అధ్యక్షుడు లయన్ మోదుంపురం వెంకటేశ్వర్ మాట్లాడుతూ, వృత్తిరిత్యా జిల్లా కేంద్రంలో ఉంటున్నప్పటికీ స్వగ్రామమైన చెన్నూరుకు ఏదైనా చేయాలనే సదుద్దేశ్యంతో గత కొద్ది రోజులుగా చెన్నూరు పట్టణ కేంద్రంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, అందులో భాగంగా 350 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు సైతం నిర్వహించమని, ఈ నెల 28న కూడా పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో మాక్స్ కేర్ మరియు రాఘవేంద్ర పిల్లల ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపును మారుమూల ప్రాంత ప్రజలు కూడా పెద్ద ఎత్తున వచ్చి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందులో భాగంగా ఉచిత మందులు కూడా పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి సమాజ్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ లాహోటి, సభ్యుడు నారాయణ ముందడా, పట్టణ వైద్యుడు శంకర్ లాల్ లాహోటి, లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షుడు డాక్టర్ లయన్ రాకేష్, కోశాధికారి లయన్ శంకర్ లింగం, జాడి తిరుపతి, వెంకటనర్సయ్య, నిమ్మల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బీసీలకు 27 మందికి మంత్రి పదవులు

**బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్**





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 24.(క్విక్ టుడే) :**
స్థానిక బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఓ బి సి మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన ఓబీసీ మోర్చా సామాజిక సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంటుకు సంబంధించిన నాలుగు అసెంబ్లీ లు (నల్లగొండ,మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ, ఓబీసీ మోర్చా మండల, పట్టణ కార్యవర్గాలతో బీసీ సమ్మేళనం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్ పాల్గొని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. దేశానికి భారత ప్రధాని చేస్తున్నటువంటి నిరంతర కృషిని కొనియాడారు ముఖ్యంగా బీసీ బిడ్డయినా ప్రధాని మోదీ సామాజిక న్యాయం కోసం అతని మంత్రివర్గంలో అత్యధికంగా 27 మందికి స్థానం కల్పించి తన సామాజిక న్యాయం చాటారు. బీసీలను అన్ని రకాలుగా అభివృద్ధి పరచటానికి ప్రధాని మోదీ విశ్వకర్మ యోజన క్రింద 18 రకాల చేతి వృత్తిదారులకు ఎలాంటి ష్యూరిటీ లేని రుణ సదుపాయాలను కల్పిస్తూ తనకు బీసీల పట్ల గల ప్రత్యేక శ్రద్ధ చూపించారు. నల్లగొండ బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ నాగం వర్షిత్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, మాట్లాడుతూ మరొకసారి మోదీ గారు ప్రధాని కావడం వంద కు రెండు వందల శాతం రుజువు అయిందని బిజెపికి వచ్చే 400 ం లో నల్లగొండ పార్లమెంటు ఉంటే మన నలగొండ అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్క బీసీ బిడ్డ ఐకమత్యంగా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి శానంపూడి సైదిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ ప్రబారి చాడ శ్రీనివాస్ రెడ్డి,ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నం ఈశ్వరప్ప ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, నలగొండ పార్లమెంట్ ఇన్చార్జి జక్కలి రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ హరి, తిరందాస్ కనకయ్య,, పెద్దగోని అంజన్న కుమార్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మదన్ మోహన్ ,యాదగిరి చారి నేతల వెంకటేష్ ,భవాని ప్రసాద్ , మెండం అనిల్ కుమార ,జిల్లా అధికార ప్రతినిది, సోమగోని దినేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి మహేష్, పట్టణ అధ్యక్షులు పబ్బు నరేందర్ గౌడ్, జిల్లా నాయకులు మండల నాయకులు, పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు ప్రసంగాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టండి

**పార్లమెంటు అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం అందరూ కృషి చేయాలి**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు**



**పినపాక, ఏప్రిల్ 24, క్విక్ టు డే న్యూస్ :** రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల పథకాల హామీలు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపల అంటే 2024 సంవత్సరంలో నా లేక 2025 వ సంవత్సరంలో నా రుణమాఫీ చేస్తారా అన్నది క్లారిటీ కోసం పోస్టు కార్డు ద్వారా ముఖ్యమంత్రికి పోస్టు కార్డు ఉద్యమం చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు బుధవారం మణుగూరు పట్టణంలోని హనుమాన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జనరల్ బాడీ పార్లమెంటరీ సన్నాహక సమావేశం లో కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రేగ కాంతారావు మాట్లాడుతూ.. మనలో మనకు ఎన్ని మనస్పర్ధలు వచ్చినా వాటిని నెమరు వేసుకోకుండా అప్పుడే మరిచిపోయి కలిసికట్టుగా పార్టీ బలుపేతానికి కృషి చేయడం కోసం ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ లో మనమంతా ఒక కుటుంబ సభ్యులుగా ఉండాలని కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు రైతుబంధు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ దళిత బంధు బీసీ బందు లాంటి ఎన్నెన్నో పథకాలు అమలు చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కే దక్కిందని తెలిపారు. గెలుపు ఓటములు సర్వసాధారణం ఓడిపోయిన వాడు గెలువక తప్పదు గెలిచినవాడు ఓటమి చవిచూడని వాడు ఉండడు ఇది సత్యం అని అన్నారు. ఓటమి నీ పదే పదే గుర్తు చేసుకోకుండా గెలుపు కోసం పోటీ పడడంలో ముందు ఉండడం కోసం పాటుపడాలని అన్నారు. తప్పకుండా త్వరలోనే తెలంగాణలో మూడవసారి ముచ్చటగా కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతాడు ప్రజలకు మరిన్ని పథకాలతో బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి కవిత హాజరైనారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాలోతు కవితకు సాధారంగా ఆహ్వానం పలికారు. కార్యకర్తలు నాయకులు, అభిమానులు సమన్వయంతో కలిసికట్టుగా కృషి చేయాలని రేగా కాంతారావు పిలుపునిచ్చారు. సమావేశానికి మణుగూరు పట్టణ మండల అధ్యక్షులు కడప అప్పారావు ముత్యం బాబు. ఏఎంసీ కురి నాగేశ్వరరావు. కో ఆప్షన్ సభ్యులు జావిద్ భాష. నియోజకవర్గ మండల అధ్యక్షులు కార్యదర్శులు సర్పంచులు జడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రభుత్వ శాఖలో అన్ని అప్పులే

**గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలో దింపింది**
**కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించుకోవాలి**
**పంచాయతీరాజ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**పినపాక, ఏప్రిల్ 24, క్విక్ టుడే న్యూస్ :**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండి తొమ్మిదిన్నర సంవత్సరాలు ఏకచత్రాధిపత్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏలి రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ చేసి, ప్రజలు ఇచ్చిన తీర్పును చవిచూసి వెళ్లిపోయారని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల ప్రభుత్వ శాఖల్లో మిగులు బడ్జెట్ ఉండకుండా చేసి అన్ని అప్పులే మిగిల్చారని వాటిని తీర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధైర్యంగా కష్టపడుతున్నాడని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. మణుగూరులో జరిగిన పార్లమెంటరీ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని ఒకటే తీరును అవలంబిస్తున్నాయని ఎద్దేవా చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి పేద ప్రజలకు ప్రతి ఒక్క కుటుంబానికి 15 లక్షల రూపాయలు తమ అకౌంట్లో వేస్తానని నమ్మబలికించి ఇప్పటివరకు లక్ష రూపాయలు కూడా వేయలేదని అన్నారు. అలాగే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటే విధంగా పెంచి, పార్లమెంటు ఎలక్షన్స్ తేదీని ఖరారు చేసేటప్పటికి గ్యాస్ పెట్రోల్ ధరలు కొంత వరకు తగ్గించారని, లేకపోతే అవి కూడా తగ్గేవి కావని ఇంకా ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచేవాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ముఖ్యమంత్రిగా తొమ్మిదిన్నర సంవత్సరాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలలో ఏ ఒక్కటి పూర్తిగా అమలు పరచకుండా తూతు మంత్రంగా పథకాలను అమలు తో సంవత్సరాలు రాజ్యాన్ని ఏలారు అని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వ పాలనను చవిచూసిన తెలంగాణ ప్రజలు 2024 ఎలక్షన్స్ లో సరైన బుద్ధి చెప్పారని అన్నారు. కొత్తగా తెలంగాణలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఐదు పథకాలను అమలు చేసిందని మరొక పథకం పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల అమలుపరచలేకపోయామని ఎలక్షన్స్ అయిపోయాక అది కూడా అమలుపరుస్తామని అదేవిధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు పదిహేను తేదీ లోపల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోఅమలు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలుగా చెప్పిన వాగ్దానాలను అమలు చేయకున్న, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలను నాలుగు నెలల్లోనే అమలుచేసి చూపిస్తున్నామని ఎద్దేవ చేశారు. 20 రోజులలో పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ముప్పై, నలభై ఏళ్లుగా రాజకీయ అనుభవం కలిగి ఉన్న నాయకులు చిరుకైన కార్యకర్తలను వెంటబెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వ విధివిధానాలను, ముఖ్యంగా ఆరు గ్యారెంటీ పథకాలను రైతులకు రెండు లక్షల రుణమాఫీ తదితర అంశాలతో ప్రతి గ్రామ మండల నియోజకవర్గ స్థాయిలో ప్రతి కుటుంబంలోని ఓటర్లందరినీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల వైపు మొగ్గుచూపు విధంగా ప్రభుత్వం చేస్తూ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి, గెలిపించుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని గుర్తు చేశారు.

# పార్లమెంట్ ఎన్నికలో ఓటు వేయం

**చెన్నూర్, ఏప్రిల్ 24. క్విక్ టుడే న్యూస్ :** మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం కోటపల్లి మండలంలోని రాజారాం గ్రామస్తులు తమ సమస్యలను తీర్చే వరకు పార్లమెంట్ ఎన్నికలో ఏ పార్టీ కి ఓటు వేయం అని తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా మా



తలరాతలు మాత్రం మారడంలేదని వాపోతున్నారు. తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను తీర్చేవరకు వెనకడుగు వేయబోమని ఇకనైనా పాలకులు, అధికార యంత్రాంగం స్పందించి సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మోడీ వ్యాఖ్యలు

## - అవి పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం - కరీంనగర్ ఎంపి అభ్యర్థి వినోద్ కుమార్



**కరీంనగర్,ఏప్రిల్24:** ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోందని కరీంనగర్ ఎంపి అభ్యర్థి వినోద్ కుమార్ మండిపడ్డారు. మోదీ ప్రధానమంత్రిగా మత వివక్షతో కూడిన వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. మోదీ వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారిపై అనర్హత వేటు వేయాలన్నారు. ఇందిరాగాంధీ హయాంలో కూడా 'ఇందిర అంటే ఇండియా.. ఇండియా అంటే ఇందిరా' అనుకున్నారని, అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని వ్యాఖ్యానించారు. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో బోయినపల్లి వినోద్ కుమార్ జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం రోజూ రెండు పూటలా ఆయన ప్రచారం కొనసాగుతోంది. బుధవారం ఉదయాన్నే వేములవాడ పట్టణంలో మార్నింగ్ వాకర్స్‌తో వినోద్ కుమార్ మాట్లాడారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కరీంనగర్ ప్రజలు గతంలో బండి సంజయ్‌కి బావోద్వేగంతో ఓట్లు వేశారని, ఐదేళ్లు ఎంపీగా ఉండి ఆయన ఐదు రూపాయలు కూడా తేలేదని వినోద్‌కుమార్ విమర్శించారు. అందుకే నియోజకవర్గ ప్రజలు ఈసారి సంజయ్‌కు ఓటు వేయొద్దని నిర్ణయించుకున్నారని చెప్పారు. గర్భిణులకు పాలు, గుడ్లు ఇస్తున్నామని బీజేపీ వాళ్లు పోస్టర్‌లు వేసుకున్నారని, ఆ పథకం జవహర్‌లాల్ నెహ్రూ అంగన్‌వాడీల ద్వారా అమలు చేసినప్పటి నుంచే ఉందని అన్నారు. వంద రోజుల ఉపాధి హామీ పనులకు నిధులు ఇస్తున్నామని చెబుతున్నారని, దాని గురించి మన చట్టంలోనే ఉందని వినోద్ కుమార్ వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి నలుగురు ఎంపీలు గెలిచి రాష్ట్రానికి తెచ్చిందేమీ లేదని అన్నారు. తాను పార్లమెంట్ సభ్యుడిగా గెలిచి తెలంగాణ సమస్యలపై 553 సార్లు ప్రశ్నలు అడిగానని, కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ సిరిసిల్ల వరకు తీసుకువచ్చానని, జాతీయ రహదారులు కూడా తీసుకువచ్చా నని చెప్పారు. బండి సంజయ్ రాజన్న సిరిసిల్ల జిల్లాకు కనీసం ఒక నవోదయ పాఠశాల కూడా తేలేదని వినోద్ విమర్శించారు. తన హయాంలో కరీంనగర్‌కు రూ.1000 కోట్ల నిధులు తెచ్చినట్లు తెలిపారు. తనను పార్లమెంటుకు పంపితే తెలంగాణ ప్రజల గొంతుకై వినిపిస్తానని ఆయన చెప్పారు. గోదావరి జలాలను అచ్చంపల్లి ద్వారా తమిళనాడు తరలిస్తాం అంటున్నారని, దాంతో మనకు అన్యాయం జరుగుతుందని అన్నారు. తాను మట్టి పనికైనా మన ఊరి వాడిగా ఉంటానని అన్నారు.

# ఊపందుకున్న నామినేషన్ల ఘట్టం

## - నేటితో ముగియనున్న గడువు - మెదక్,జమిరాబాద్‌లలో బిఆర్ఎస్ అబ్యర్థుల నామినేషన్లు


హైదరాబాద్,ఏప్రిల్24: ఎన్నికల నామినేషన్ల ఘట్టం గురువారంతో ముగియనుంది. దీంతో అభ్యర్థులు నామినేషన్లు వేసే పనిలో పడ్డారు. కొందరు మరోమారు సెట్లను సమర్పిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా మే నెల 13న పోలింగ్ జరగనుండటంతో.. నామినేషన్‌ల ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ నెల 18 మొదలైన నామినేషన్‌లకు రేపటితో గడువు ముగియనుంది. గడువు ఒక్కరోజే ఉండటంతో పెద్ద సంఖ్యలో నామినేషన్‌లు దాఖలవుతున్నాయి. బుధవారం మెదక్ లోక్‌సభ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి సెట్ 1 నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి వెంట సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్, బీఆర్ఎస్ నేత పుష్ప నాగేష్ యాదవ్ ఉన్నారు. జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, అనుచరులతో కలిసి సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన గాలి అనిల్ కుమార్.. ఎన్నిలక రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా అభ్యర్థి అనిల్ కుమార్ వెంట బీఆర్ఎస్ కీలక నేత, రాష్ట్ర మాజీ మంత్రి హరీశ్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ రెడ్డి ఉన్నారు. తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా మే 13న పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాజీ కలెక్టర్, వెంకట్రామ్ రెడ్డి బుధవారం ఉదయం నంగునూర్ మండలం, కొనాయి పల్లి వెంకటేశ్వరా స్వామి దేవాలయంలో స్వామి పాదాల వద్ద నామినేషన్ పత్రాలు పెట్టీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నామినేషన్ పత్రాలను కొనాయిపల్లి ఆలయంలో పెట్టీ ప్రత్యేక పూజలు చేశామని, ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. మెదక్ ప్రజల



కుటుంబ సభ్యుడిగా ఉంటానని, ప్రజల సేవకు అంకితం అవుతానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో తాను ఇచ్చిన హామీలు అమలు చేస్తానని, వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం తీసుకున్న దేవుడిపై సాక్షిగా ప్రమాణం చేసి చెబుతున్న.. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని వెంకట్రామ్ రెడ్డి స్పష్టం చేశారు. రూ. 100 కోట్లతో ఫంక్షన్ హాల్, పేదలకు విద్య అందిస్తామన్నారు. మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా ఘనవిజయం సాధిస్తానని వెంకట్రామ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కలెక్టర్‌గా పనిచేసే అవకాశం తనకు రావడం అదృష్టమని వెంకట్రామ్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకే తాను మెదక్ ఎంపీగా పోటీ చేస్తున్నానన్నారు. కలెక్టర్‌గా మెదక్ ఉమ్మడి ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశానని, ఇకపై రాజకీయాల్లోనూ పేదలకు సేవ చేస్తానని వెంకట్రామ్ రెడ్డి ప్రకటించారు.

# విశాఖ ఉక్కు నష్టాలు తెలియవా

## - వీరిని నమ్ముకుంటే నెత్తిన గుడ్డ వేసుకోవాల్సిందే - సిఎం జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ రామకృష్ణ



**విజయవాడ,ఏప్రిల్24:** విశాఖ ఉక్కు నష్టాల్లో ఉందన్న విషయం తెలియదనటం సీఎం పదవికే అవమానమని సిపిఐ కార్యదర్శి రామకృష్ణ అన్నారు. జగన్, చంద్రబాబు బీజేపీ తానులో ముక్కలేనని.. వైసీపీ, టీడీపీలలో ఎవరిని గెలిపించినా బీజేపీ కుంపటి ప్రజల నెత్తిన పెట్టడం ఖాయమని రామకృష్ణ వ్యాఖ్యానించారు.. ఎన్డీఏ తోనే వైసీపీ కాపురమంటూ మనసులో మర్మాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బయటపెట్టారని రామకృష్ణ విమర్శించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. 1200 రోజులుగా విశాఖ ఉక్కు ఉద్యమం జరుగుతున్నా పట్టించుకోని జగన్‌కు ఇవాళ ఉక్కు కార్మికుల ఓట్లు గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంటు కార్మిక సంఘాల నాయకులకు సీఎం జగన్ పెద్ద ఝలక్ ఇచ్చారు. స్టీల్‌ఎ÷-లాంట్ సమస్యలు పరిష్కరించాలని నేతలు కోరగా, ఆయన విచిత్రమైన సమాధానం ఇచ్చారు. 'ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 230-240 కంటే ఎక్కువ సీట్లు రాకూడదని ప్రార్థన చేయండి. అప్పుడు వైసీపీ మద్దతుతో బీజేపీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది' అని జగన్ సెలవిచ్చారు. తద్వారా కేంద్రంలో ఎన్డీయేకే తన మద్దతు ఉంటుందనే విషయాన్ని సూటిగా చెప్పేశారు. గత ఎన్నికల సమయంలో 25 ఎంపీ సీట్లు తనకు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదాను సాధిస్తానని చెప్పిన జగన్, ఆ తర్వాత మాత్రం.. 'దేవుడి దయ మనకు లేదు. కేంద్రంలో బీజేపీకి మన అవసరం లేకుండా పోయింది' అని చేతులెత్తేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా అదే పాట పాడటం గమనార్హం. తమ సమస్యలు పరిష్కరించాలని వచ్చిన 'ఉక్కు' కార్మికులతో.. 'స్టీల్ ఎ÷-లాంటు నష్టాల్లో ఉందా?' అని చిత్రంగా ప్రశ్నించారు. వాస్తవానికి గత రెండ్రోజులుగా విశాఖ పర్యటనలో ఉన్న ఆయన, స్టీల్‌ఎ÷-లాంటు సమస్యపై గానీ, అదానీ గంగవరం పోర్టులో కార్మికుల సమ్మెపై గానీ ఎక్కడా మాట్లాడలేదు. ఎన్నికల సమయం కావడం, స్టీల్‌ఎ÷-లాంటు ఉద్యోగులు, కార్మికులు ఓట్లు కలిపి 50 వేలకుపైగా ఉండడం, ఇప్పుడు వారి సహకారం అవసరం కావడంతో వైసీపీ నాయకులు.....సీఎంతో భేటీకి ఉక్కు సంఘాల నాయకులకు అపాయింట్‌మెంట్ ఇప్పించారు. అన్ని కార్మిక సంఘాలకు చెందిన 20 మంది నాయకులు మంగళవారం ఉదయం ఎండాడలో బస వద్ద జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీఎం పరిష్కరించదగిన సమస్యలనే వారు ప్రస్తావించారు. విజయనగరం జిల్లా గర్భాంలో మాంగనీస్ గనులను, పక్కనే సారిపల్లిలో ఇసుక గనుల లీజు కాలం ముగిసిపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటిని రెన్యువల్ చేయడం లేదు. వాటిని త్వరగా రెన్యువల్ చేయాలని నాయకులు కోరగా, వాటిని రెన్యువల్ చేయలేమని పరోక్షంగా స్పష్టంచేశారు. బొగ్గు కొరత వల్ల తాము ప్రతి నెల 80 కోట్ల నుంచి రూ.90 కోట్ల విద్యుత్ వినియోగిస్తున్నామని, అందుకు ఏ నెలకా నెల చెల్లించాలని ఈపీడీసీఎల్ నోటీసులు ఇస్తూ ఒత్తిడి పెడుతోందని, వాటిని వాయిదాలో చెల్లించడానికి అనుమతించాలని ఉక్కు నాయకులు కోరారు. దానికీ సీఎం నిరాకరించారు. 'డిస్కమ్‌లకు రూ.లక్ష కోట్ల అప్పులు ఉన్నాయి. మీరు కాకపోతే బిల్లులు సకాలంలో ఇంకెవరు కడతారు?' అంటూ ఎదురు ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులు చాలా ఉన్నాయని, ఈ నెల 50 శాతం జీతాలే ఇచ్చారని, సంస్థ నష్టాల్లో ఉందని నాయకులు వివరించగా....జగన్ స్టీల్ ఎ÷-లాంటు నష్టాల్లో ఉందా? అంటూ రెండు మూడుసార్లు రెట్టించి అడిగారు. దాంతో నాయకులు అవాక్కయ్యారు. 2020-21 ఆర్థిక సంవత్సరం తరువాత వరుసగా నష్టాలు వస్తున్నాయనీ, ఇప్పటికి రూ.6 వేల కోట్ల నష్టాల్లో ఉంటే..ఆ విషయమే తెలియదన్నట్టుగా జగన్ మాట్లాడడం వారు జీర్ణించుకోలేకపోయారు. స్టీల్‌ప్లాంటు సమస్యలు పరిష్కారం కావాలంటే...మీరు ఎన్డీయే అభ్యర్థులను ఓడించాలి. ఎన్డీయేకు మెజార్టీ సీట్లు రాకపోతే వైసీపీ ఎంపీల మద్దతు అవసరమవుతుంది. అలా జరిగితే... ఒడిశా నుంచి ఐరన్‌ఓర్ సరఫరాకు ఏకంగా పైపులైన్ వేయించేస్తా' అని జగన్ అన్నారు. ఇదంతా 'చేతిలో ఉన్న చిల్లిగవ్వ ఇవ్వడుగానీ బంగారం ముద్దలు పెడతాడంటా' అన్నట్లుగా ఉందని కార్మిక నేతలు వెనుదిరిగారు.

# ప్రతిపక్షాలను వేధించడమే లక్ష్యం

## - పోలీస్ రాజ్యం నడిపిన జగన్
## - టీడీపీ నేత బోండా ఉమా విమర్శలు

**విజయవాడ,ఏప్రిల్24:** రాష్ట్రంలో ఐదేళ్లు పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష పార్టీలు నేతలు, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టారని టీడీపీ నేత బోండా ఉమా విమర్శించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు పవన్ కళ్యాణ్ వంటి నాయకులను పోలీసులు వేధించారన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక, నామినేషన్‌లు వేశాక కూడా పోలీసులు అరాచకాలు ఆగలేదన్నారు. తాడేపల్లి ప్యాలెస్ ఒత్తిడితో కొంతమంది పోలీసులు టీడీపీ అభ్యర్థులపై అనేక కేసులు పెట్టారన్నారు. తప్పుడు కేసులు పెట్టారనేందుకు తానే ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. సీఎం పరిధిలో పోలీసులు లేరనే విషయం కూడా తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో పోలీసులు పనిచేయాలన్నారు. సజ్జల, మరో గొట్టంగాడు చెప్పాడని తమపై అక్రమ కేసులా అంటూ విరుచుకుపడ్డారు. నిన్న ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుందన్నారు. పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమావళి వర్తిస్తుందని తెలిపారు. వైసీపీ కండువా కప్పుకుని పనిచేసే పోలీసులపై ఫిర్యాదు చేస్తామని.. చట్టానికి, నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నార్త్ ఏసీపీ డి.యన్.ఎ ప్రసాద్, సీఐ దుర్గా ప్రసాద్‌లు వైసీపీకి అనుకూలంగా పని చేస్తున్నారని ఆరోపించారు.'వెల్లంపల్లి పోస్టలు వేపించారని స్వామి భక్తి చూపుతున్నారు. మమ్మల్ని అన్యాయంగా ఇబ్బందులు పెడుతున్నారు. మా వాళ్లు ఎక్కడైనా కనిపిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు. పోటీలో ఉన్న నేను ప్రచారానికి అనుమతి ఇవ్వాలని అర్జీ పెట్టాం. ఏసీపీ, సీఐలు అనుమతి రిజక్ట్ చేస్తున్నట్లు ఆర్‌ఓకి చెప్పారు. నేను స్వేచ్ఛగా ప్రచారం చేసుకునే వీలు లేకుండా చేశారు. అడిగితే పనికిమాలిన కారణాలు, ఆంక్షలు పెడుతున్నారు. ఏ సమయంలో ఏ వీధిలో ఎవరి ఇంటి ముందు ఉంటారో సమయం చెప్పాలంట. ఎన్నికల ప్రచారంలో చెప్పిన సమయం ప్రకారం ప్రచారం నడుస్తుందా? నా రాజకీయ జీవితం లో ఇటువంటి నిబంధన ఎప్పుడూ చూడలేదయ, వినలేదు. దేశం మొత్తం లో కూడా పోటీ చేసే అభ్యర్థిగా రాత్రి తొమ్మిది వరకు ప్రచారం చేసుకోవచ్చు. నాకు పోలీసు పర్మిషన్ లేదని నా ప్రచారం ఆపడం దుర్మార్గం కాదా? వెల్లంపల్లికి ఈ నిబంధనలు వర్తించవా? సమయం వారికి పట్టదా?. ఇప్పటికే ఈ ఏసీపీ, సీఐలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. ఈరోజు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలిసి మరోసారి ఆధారాలతో ఫిర్యాదు చేస్తున్నాం అని బోండా ఉమా వెల్లడించారు.

# వైకాపా ప్రలోభాలకు దూరంగా ఉండండి

## ప్రచారంలో పురందేశ్వరి పిలుపు



**రాజమండ్రి,ఏప్రిల్24:** అధికార పార్టీ ప్రలోభాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి కోరారు. బుధవారం గోపాలపురం మండలంలో విస్తృతస్థాయిలో ప్రచారం చేస్తున్న బీజేపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థి పూరందేశ్వరికి తెలుగు మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలు నియోజవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అక్రమ సంపాదనపై దృష్టి తప్ప, అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని ఆగ్రహించారు. దళిత యువకులకు మృతికి కారణమైన హోం మంత్రి వనితను ప్రజల తిప్పికొట్టాలన్నారు. ప్లెక్సీల విషయంలో దళిత యువకుడు బలవన్మరణానికి హోంమంత్రి కారణ మయ్యారని మండిపడ్డారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గోపాలపురం నియోజవర్గ పరిధిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న స్మశాన భూముల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాజమండ్రి పార్లమెంటు పరిధిలో ఉన్న ఎన్డీఏ కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు అందరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైసీపీ నాయకుల ప్రలోభాలకు, బెదిరింపులకు ప్రజలు లొంగవద్దన్నారు. మే 13న స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించు కోవాలని పురందేశ్వరి వినతి చేశారు. కాగా.. పురందేశ్వరితో పాటు గోపాలపురం నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు కూడా జిల్లా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో భారీగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేసన్ల రద్దు

## రాజ్యాంగం కూడా మార్చేస్తారు
## తిరుపతి కాంగ్రెస్ అభ్యర్థి చింతా మోహన్



**తిరుపతి,ఏప్రిల్24:** బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తుందని,ఎస్సీ, ఎస్టీ , ఓబీసీ , మైనార్టీలకు రిజర్వేషన్లు రద్దవుతాయని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రల పట్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చింతామోహన్ సూచించారు. సొంత రాజ్యాంగం కోసం మోడీ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు తమ ఓటు హక్కుతో బీజేపీకి గుణపాఠం చెప్పాలన్నారు. భారతదేశం ఏమైపోతుందోనన్న ఆందోళన అన్ని వర్గాల్లో వ్యక్తమవుతోందన్నారు, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టుతో బీజేపీ పతనం ప్రారంభమైందని, ఈసారి బీజేపీ ప్రతిపక్ష స్థానానికి పరిమితమవుతుందని అన్నారు. మేకప్ లేనిదే మోదీ బయటకు రారని, ఆయన మేకప్ ఖర్చురోజుకు రూ.20 వేలు అవుతుందని చింతామోహన్ అన్నారు. రాష్ట్రంలోని టీడీపీ , వైసీపీ పార్టీలు మోదీ, అమిత్ షా జేబులోకి వెళ్లిపోయాయని విమర్శించారు. రాబోయే పదిహేను రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఆంధ్రప్రదేశ్ ప్రజలు, దేశ ప్రజలు విజ్ఞతతో, వివేకంతో, ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఓటు వేయాలని సూచించారు.

# కెసిఆర్ వితండవాదం !



తప్పులెన్ను వారు తమ తప్పులెరగరు..అని శతకకారుడు ఎప్పుడో చెప్పాడు. అది కెసిఆర్ విషయంలో బాగా పనికి వస్తుంది. ఎన్నో తప్పులు చేసినా..కనీసం ఒక్కటయినా ఒప్పుకోవడానికి ఆ మహానుభావుడు సిద్దంగా లేదు. అందులో ప్రధానమైనదే ఫోన్ ట్యాపింగ్ అంశం. మొత్తానికి ఫోన్ ట్యాపింగ్‌తో తమకు సంబంధం లేదని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక్కముక్కలో తేల్చేశారు. పోలీసులు విధి నిర్వహణలో భాగంగా చేసే పనికి తమకు సంబంధం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ సిల్లీ, థర్డ్ క్లాస్ ఆరోపణ. లా అండ్ ఆర్డర్ కాపాడటానికి, ప్రతీప శక్తులను అడ్డుకోవడానికి పలు మార్గాల్లో పోలీసులు సమాచారం సేకరిస్తుం టారు. అందులో ఇంటర్‌సెప్షన్ ఒకటి. అది అధికారికంగా చేస్తారు. 'ఫలానా వ్యక్తుల ఫోన్లను ట్యాప్ చేసినం' అని అధికారులు ముఖ్యమంత్రి కి చెప్పరు. సీఎంకు సంబంధముండదు. ఇప్పుడున్న ముఖ్యమంత్రికీ రోజూ ఇంటెలిజెన్స్ బ్రీఫింగ్ వస్తుంది. దీన్నికూడా రాజకీయం చేయడమంటే దివాళాకోరుతనం ఇంకోటి ఉండదని ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఇంతకాలం మౌనంగా ఉంటూ తనపై వచ్చిన ఆరోపణలను ఇలా కొట్టి పడేశారు. అయితే ఇప్పటి వరకు జరిగిన, జరుగుతున్న దర్యాప్తులో అనేక విషయాలు బయట పడుతున్నాయి. వాటి గురించి మాట్లాడ లేదు. మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగితే మాత్రం తానే సిఎంనని కూడా చెప్పుకున్నారు. నిజానికి ఇలా జరుగుతాయా అన్నది ఆయనకే తెలియాలి. ఆర్థిక దివాళా అన్నది అతిపెద్ద సమస్య. దీనిపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టీఆర్ఎస్ అంటే ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో అధికారంలో వచ్చింది. కేసీఆర్ అధికార పగ్గాలు చేపట్టిన అనంతరం తెలంగాణలో ఉద్యమ నినాదాలకు తిలోదకాలు ఇచ్చి నియంతృత్వ పాలన సాగించారు. నేనే రాజు,నేనే మంత్రి అనే రీతిలో నియంత పాలన సాగింది. ప్రతిపక్షాలు లేని వ్యవస్థ కావాలని కలలు కన్నారు. ప్రతిపక్షాలను గౌరవించకుండా, వాటిని గుర్తించకుండా పాలన చేశారు. ఏ ఒక్క సందర్భంలోనూ పదేళ్ల కాలంలో ఆయన విపక్షాలతో చర్చించలేదు. సంచలనం కలిగించిన పేపర్ లీకేజీలు, మేడిగడ్డ కుంగుబాటు వంటి సమస్యలను కూడా ఏనాడు చర్చించలేదు. అసెంబ్లీలో చర్చ లేకుండా చేశారు. ఇకపోతే ప్రతిపక్షమే లేకుండా చేయాలని చూసి కాంగ్రెస్, టిడిపి, సిపిఐ ఎమ్మెల్యేలను గంపగుత్తగా తన మందలో కలుపుకున్నారు. దీనికి తెలంగాణ పునరేకీకరణ అని చెప్పుకొచ్చారు. ఈ పార్టీలకు తెలంగాణలో ఉనికి లేకుండా చేశారు. ఆ తరువాత కాంగ్రెస్ నాయకులను కూడా కొనుగోలు చేసి ఆ పార్టీని బలహీనపర్చారు. ఇప్పుడు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటువేయండి అంటున్న నేతలంతా అప్పుడు నిర్లజ్జగా ఎమ్మెల్యేలను కలుపుకున్నారు. అసెంబ్లీలో ఎవ్వరినీ మాట్లాడనీయకుండా చేశారు. మాట్లాడిన వారిని సస్పెండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రత్యేక పాత్ర పోషించిన అన్ని పార్టీల ఎమ్మెల్యేను కూడా దుర్మార్గంగా టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. 2018లో టీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికార పగ్గాలు చేపట్టిన తరువాత అదే పనిని కొనసాగించారు. తెలంగాణ అంటే టీఆర్ఎస్ అంటే నేనే అనే అహంభావంతో కెసిఆర్ వ్యవహరిం చారు. అందుకే ప్రభుత్వం పడిపోయాకనే జరిగిన అనేక అవతవకలు అక్రమాలు బయటకు వస్తున్నాయి. ఈ క్రమంలో ఫోటన్ ట్యాపింగ్‌ను తూఛ్.. అన్నంత మాత్రాన అది పోయేది కాదు. నిజాలు నిగ్గు తేలుస్తారు. ఎవరెవరు ఎలా వ్యవహరించారో, ఎంతగా బరితెగించారో తెలుస్తోంది. ప్రభుత్వ యంత్రాంగంలోతనకు నచ్చిన ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఉన్నతాధికారులు.. అంటే చెబితే వినే వారిని ఏళ్లుగా ఒకే పదవిలో కొనసాగించారు. పది జిల్లాల తెలంగాణ 33 జిల్లాలు చేసి పరిపాలన చిన్నాభిన్నం చేశారు. ఇలాచేసి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారు. అనవసరంగా కలెక్టరేట్ల నిర్మాణాలకు తగలేశారు. ఇలాంటి సమయాల్లో కూడా విపక్షాలతో చర్చించాలన్న ఇంగితం కెసిఆర్ ప్రదర్శించలేదు. ఏకపక్షనిర్ణయాలు, నియంతృత్వం పోకడలు భరించలేనంతగా సాగాయి. ఉద్యమంలో పాల్గొన్న మేధావుల సలహాలు తీసుకోకపోవడం అటుంచి వారిని గడపకూడా తొక్కనీయలేదు. ఏకవ్యక్తి పోకడలతో అధికార దుర్విని యోగానికి పాల్పడ్డాడు. చట్టాలను చట్టుబండలు చేశాడు. మాట్లాడిన వారిపై కేసులు పెట్టారు. ప్రాజెక్టుల్లో అయితే భారీగా అవినీతి బయటపడింది. రైతులను రోడ్డున పడేశారు. ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయించి జులుం చలాయించారు. అయినా వారికి గౌరవంగా దక్కాల్సిన పరిహారం దక్కలేదు. సాగునీటి ప్రాజెక్టులు పనులను పక్కకు పెట్టి మేడిగడ్డ అన్నారు. సుందిళ్ల బ్యారేజిలు కట్టి కాళేశ్వరం రూపొందించారు. కాళేశ్వరం పేరుతో ప్రత్యేక కార్పొరేషన్ పెట్టి దాదాపు 94 వేల కోట్ల రూపాయల ఖర్చు చేశారు. ఇలా ఇబ్బడిముబ్బడిగా చేసిన అప్పులు ఆర్థిక అరాచకత్వానికి అద్దం పడుతున్నది. అడ్డగోలుగా విద్యుత్ వ్యయం, అప్పులు, వడ్డీలు, కాళేశ్వరం ప్రాజెక్టు రూపేణా ప్రభుత్వం మీద ఆర్థిక భారం మోపారు. సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం విషయం లో కేసీఆర్ ఒంటెద్దు పోకడలు అనేక తప్పటడుగులు వేశారు. సిద్దిపేటతోపాటు కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కు నీళ్లు వచ్చే విధంగా కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టారు. మేడిగడ్డ వద్ద పిల్లర్లు కుంగిపోవడం, సుందిళ్ల వద్ద ప్రాజెక్టులకు బుంగలు పడటం కేసీఆర్ మార్కు పాలనకు అద్దం పడుతోంది. ప్రజాసమస్యల వేదిక ప్రజాగొంతుక అయిన ఇందిరాపార్కు ధర్నాచౌక్ ఎత్తివేసిన ఘనత కూడా కేసీఆర్‌కే చెల్లుతుంది. ఇలా అనేక అవకతవకలు, అక్రమాలకు పాల్పడ్డ కెసిఆర్..తప్పులను ఒప్పుకోవడానికి సిద్దంగా లేరు. ఇంకా నాలుగు నెలల క్రితమే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులపై ఎదురుదాడికి దిగుతున్నారు. వారు ఏమీ చేయడం లేదని రోడ్డెక్కి గోల చేస్తున్నారు. రాజకీయాలను భ్రష్టు పట్టించిన కేసీఆర్‌కు ఇప్పుడు బీఆర్ఎస్ మునిగిపోయే ప్రమాదం ఏర్పడింది. అయినా తండ్రీ కొడుకులు, అల్లుడు బింకం వదలడం లేదు. కవిత లిక్కర్ కేసు ఉత్తిదే అంటారు. ఫోన్ ట్యాపింగ్ ఉత్తిదే అంటారు. అప్పులు చేసి అభివృద్ధి చేశామంటారు. ఇలా వారు చెప్పినవి నమ్మితే మోసపోయేది ప్రజలే.

# ఇద్దరు మంత్రులకు సవాల్‌గా రెండు సీట్లు

**- భువనగిరి,నల్లగొండల్లో గెలుపు అనివార్యం - గట్టిగా కృషి చేస్తున్న ఉత్తమ్, కోమటిరెడ్డి**



**నల్లగొండ,ఏప్రిల్24:** నల్గొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ అగ్ర నేతలకు సవాల్ గా మారాయి. ముఖ్యంగా ఇద్దరు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ఈ రెండు సీట్లు సవాల్ లాంటివే. గెలవడంతో పాటు, మెజార్టీ సాధిస్తేనే వీరికి గౌరవం దక్కుతుంది. ఇక్కడ పార్టీల మధ్య జరుగుతున్న పోటీ కంటే నల్గొండ వర్సెస్ భువనగిరి మధ్య జరుగుతున్న పోటీగానే కాంగ్రెస్ భావిస్తోంది. ఇద్దరు జిల్లా మంత్రులు, ఇన్ చార్జి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దేశంలోనే అత్యధిక మెజార్టీ సాధిస్తామని శపథం చేయడం ఆసక్తికరంగా మారింది. రెండుచోట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ఉమ్మడి నల్గొండ జిల్లాకు ప్రత్యేకమైన గుర్తింపు తెస్తామని మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రెండుచోట్ల బీఆర్ఎస్, బీజేపీ పోటీనే కాదని, నల్గొండ కాంగ్రెస్, భువనగిరి కాంగ్రెస్ మధ్య జరుగుతున్న యుద్ధమని రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. నాలుగు లక్షల మెజార్టీ సాధిస్తామని అంటున్నారు. ఈ ఎన్నికల్లో రెండు పార్టీలకు డిపాజిట్లు దక్కకుండా జిల్లా అగ్రనేతలు పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో నల్గొండ ఎంపీ సెగ్మెంట్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. అదే స్పీడ్‌తో మెజార్టీ కూడా సాధించి తీరుతామని మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి పనిచేస్తున్నారు. దివంగత ఎంపీ రావి నారాయణరెడ్డికి వచ్చిన రికార్డు మెజార్టీని బ్రేక్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. నల్గొండ, భువనగిరి ఎంపీ సెగ్మెంట్ల పరిధిలోని 14 నియోజకవర్గాల్లో 12 చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. వీరంతా అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించారు. దీంతో ఎంపీ ఎన్నికల్లో నాలుగు లక్షల మెజార్టీ వస్తదనే ధీమాతో ఉన్నారు. 1952లో సార్వత్రిక ఎన్నికల్లో రావి నారాయణరెడ్డికి 2,72,280 మెజార్టీ వచ్చింది. ఈయన భువనగిరి నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. ఈ ఎన్నికల్లో దేశంలో నెహ్రూకు వచ్చిన మెజార్టీ కంటే రావి నారాయణకు వచ్చిన మెజార్టే ఎక్కువ. ఆ తర్వాత మళ్లీ 2009లో నల్గొండ ఎంపీ సెగ్మెంట్‌లో గుత్తా సుఖేందర్?రెడ్డికి 1,52,982 ఓట్ల మెజార్టీ రాగా, 2014 లో 1,93,156 ఓట్ల మెజార్టీ వచ్చింది. రెండు ఎంపీ సీట్లను కాంగ్రెస్ సీనియర్లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. రెండుచోట్ల సీఎం రేవంత్ రెడ్డి సన్నిహితులు కావడం ఒక ఎత్తయితే, సీఎంతో జిల్లా నేతలకు ఉన్న విభేదాలు కూడా ఈ ఎన్నికల్లో తుడిచిపెట్టుకు పోయాయి. అందరూ ఐక్యంగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుపైనే దృష్టి పెట్టారు. నల్గొండకు మించి భువనగిరి అభ్యర్థి 3 లక్షల మెజార్టీ సాధిస్తే యాదాద్రి టెంపుల్ పేరును మళ్లీ యాదిరిగుట్టగా మారుస్తానని, మూసీ ప్రక్షాళన చేస్తామని, గంధమల్ల, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులు పూర్తిచేస్తామని సీఎం రేవంత్ ఇటీవలే హామీ ఇచ్చారు. అంతేకాకుండా నల్గొండలో ఫ్లోరైడ్ మహమ్మారిని నిర్మూలించేందుకు శ్రీశైలం సొరంగ మార్గం పనులు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ క్రమంలో విపక్ష బిఆర్ఎస్‌కు సవాళ్లు విసరుతూ ప్రచారం సాగిస్తున్నారు. బిఆర్ఎస్ ఖాళీ అవుతుందని అంటున్నారు.

# పాయకరావు పేటలో పాగా వేసేదెవరో

**అనితకు సెంటిమంట్ కలసి వచ్చేనా?**




**అనకాపల్లి,ఏప్రిల్24:** అనకాపల్లి జిల్లా పాయకరావు పేట బరిలో దిగిన తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇక్కడి నుంచి ఒకసారి గెలిచిన వారు మళ్లీ గెలవరన్న సెంటిమెంట్ ఉంది. దీంతో అనిత గెలుస్తుందా లేదా అన్న చర్చ మొదలయ్యింది. ఈ ఎన్నికల్లో వైసీపీ తరఫున కంబాల జోగులు బరిలో ఉండగా.. కూటమి తరఫున వంగలపూడి అనిత పోటీ చేస్తున్నారు. ఆమె చరిత్ర తిరగరాస్తారా అన్నది చూడాలి. కాగా.. అనిత 2014 ఎన్నికల్లో ఇక్కడ్నుంచి 2,828 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇక జోగులు ఈ నియోజకవర్గం నుంచి ఒక్కసారి పోటీ చేయలేదు.. ఇదే తొలిసారి. అయితే.. 2004లో పాలకొండ, 2014 ఎన్నికల్లో రాజాం నుంచి, 2019లో కూడా రాజాం నుంచి పోటీచేసి మొత్తం మూడుసార్లు అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. ఈ ఎన్నికల్లో పాయకరావుపేట కు వైసీపీ హైకమాండ్ ట్రాన్స్‌ఫర్ చేసింది. దీంతో సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న జోగులు గెలుస్తారా..? లేకుంటే ఇదివరకే ఒకసారి గెలిచిన అనిత గెలుస్తారా..? అనేది చూడాలి. అయితే.. ఒక్కసారి ఓడితే.. మళ్లీ గెలవడం కష్టమేనన్న హడావుడితో అటు వైసీపీలో.. ఇటు కూటమిలోనూ టెన్షన్ మొదలైంది. పాయకరావుపేట నియోజకవర్గంలో పోటీ చేసినవారు ఒకసారి ఓడిపోతే ఇక అంతే సంగతులన్న ప్రచారం ఉంది. రెండోమారు మళ్లీ గెలిచిన సందర్భాలు లేవు. గంటెల సుమన, చెంగల వెంకట్రావు, కాకర నూకరాజు పాయకరావుపేట నుంచి పలుమార్లు పోటీ చేశారు. అయితే ముగ్గురూ ఒకసారి ఓడిపోయిన తరువాత ఎన్నిసార్లు పోటీ చేసినా తిరిగి గెలవలేదు. 1983 ఎన్నికల్లో టీడీపీ తరఫున తొలిసారిగా గెలుపొందిన గంటెల సుమన ఆ తరువాత నాదెండ్ల భాస్కరరావుకు మద్దతు తెలిపి టీడీపీకి దూరమయ్యారు. అనంతరం 1985లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా కాకర నూకరాజు మొదటిసారి పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత 1989, 1994 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కాకర నూకరాజుకి ప్రత్యర్థిగా, అదేవిధంగా 1999లో టీడీపీ తరపున తొలిసారిగా పోటీ చేసిన చెంగల వెంకట్రావుకు ప్రత్యర్థిగా కాంగ్రెస్ (అనీనిణసుబబ) తరపున గంటెల సుమన పోటీ చేసి...ఆ మూడు ఎన్నికల్లోనూ వరుసగా ఓటమి పాలయ్యారు. 1999 ఎన్నికల్లో అన్న తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన కాకర నూకరాజు మూడో స్థానంలో నిలిచారు. అదేవిధంగా 2004లో టీడీపీ తరపున చెంగల వెంకట్రావు రెండోసారి పోటీ చేయగా.. కాంగ్రెస్ తరపున పోటీ చేసిన ఎ.విజయరావుతో పాటు ఇండిపెండెంట్‌గా పోటీలో నిలుచున్న గంటెల సుమన ఓటమిపాలయ్యారు. 2009లో టీడీపీ తరపున మూడోసారి బరిలోకి దిగిన చెంగల వెంకట్రావు కాంగ్రెస్ అభ్యర్థి గొల్ల బాబూరావు చేతిలో ఓటమి చెందారు. ఆ తరువాత 2012 ఉప ఎన్నికలో వైసీపీ తరపున పోటీ చేసిన గొల్ల బాబూరావు విజయం సాధించగా టీడీపీ టికెట్టుపై పోటీచేసిన చెంగల వెంకట్రావు, కాంగ్రెస్ తరపున పోటీ చేసిన గంటెల సుమన ఓటమిపాలయ్యారు. ఆ తరువాత 2014లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీచేసిన చెంగల వెంకట్రావు ఓటమి చెందారు. ఇక 2019లో బీజేపీ టికెట్‌పై పోటీ చేసిన కాకర నూకరాజు నోటా కంటే తక్కువ ఓట్లు సాధించి ఓడిపోయారు. ఇలా గంటెల సుమన ఒకసారి ఎన్నికల్లో ఓడిన తరువాత ఐదుసార్లు పోటీచేసినా గెలవలేకపోయారు. అదేవిధంగా చెంగల వెంకట్రావు, కాకర నూకరాజు ఒక సారి ఓటమిపాలైన తరువాత రెండు పర్యాయాలు పోటీ చేసినా గెలవలేదు.

## ఇందూరు గౌరవం నిలబెడతా

**- కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం - ఎంపి అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**నిజామాబాద్,ఏప్రిల్24:** పార్లమెంట్ ఎన్నికల ప్రచార ఊపందుకుంటున్న వేళ నిజామాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి దూకుడుగా ముందుకు పోతున్నారు. గెలుపు తనదేనని ధీమాతో ఉన్నారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ ప్రచరారంతో మరింత ఊపు వచ్చింది. సోమవారం జిల్లాకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి రాకతో కాంగ్రెస్‌లో ఉత్సాహం నిండింది. ప్రజల నుంచి స్పందన లభించింది. ఈ క్రమంలో ఎండ వేడిని ఉక్కబోతను ఏమాత్రం లెక్కచేయక సీఎం కోసం ప్రజలు ఓపికతో ఎదురుచూశారు. పౌరుషం గల రైతులు, కార్యకర్తలున్న ఇందూర్ గడ్డలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ గెలవాలని, పార్లమెంటులో వాణి వినబడాలని జీవన్ రెడ్డి అంటున్నారు. ధర్మపురి అర్వింద్ ఐదేళ్లుగా నిజామాబాద్‌కు చేసిందేమీ లేదన్నారు. పసుపుబోర్డు పేరుకు ప్రకటన వచ్చినా ఒరిగిందేమీ లేదన్నారు. 120 రోజుల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పనైపోయిందని ప్రచారం జరుగుతున్న టైంలో రేవంత్‌రెడ్డి తిరిగి పార్టీని అధికారంలోకి తెచ్చిన మొనగాడని పేర్కొన్నారు. ప్రజల సేవకే ఇక తన జీవితం అంకితం చేశానని జీవన్‌రెడ్డి అన్నారు. రాజకీయాల్లో క్రమశిక్షణ ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్డీయే ప్రభుత్వంతో మంచి సంబంధాలున్నా ఎంపీగా కవిత పసుపు, చెరకు రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఎంపీగా అర్వింద్ అదే బాటలో నడిచారన్నారు. ఆయన నిర్లక్ష్యంతో పసుపు పంట సాగు విస్తీర్ణం తగ్గిందన్నారు. ఇప్పుడు బుద్ధిగా ఉంటాను మరో ఛాన్స్ ఇవ్వమని కోరుతున్న ఆయన్ను నమ్మొద్దన్నారు. తాను గెలిచాక ఇందూర్ ను స్మార్ట్ సిటీ చేస్తానని, రైల్వే సర్వీస్ లు పెంచుతానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.

## బిజెపి, బిఆర్ఎస్‌లకు డిపాజిట్లు రావు

**- ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ గెలవాలి**
**- మంత్రి ఉత్తమ్ పిలుపు**



**నల్లగొండ,ఏప్రిల్24:** పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మనుగడ ఉండదన్నారు. దేశంలోనే అత్యధిక మెజార్టీని నల్లగొండ పార్లమెంట్ నుంచి రఘువీర్‌కు అందించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిందని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకోసం ఇండియా కూటమి గెలుపు చరిత్రాత్మక అవసరమన్నారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న మోదీ వారి ఆదాయాన్ని తగ్గించారని ఆరోపించారు. బీజేపీ వారికి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. రాష్ట్రంలో 14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఎన్నికల తర్వాత కొత్త రేషనకార్డులు ఇస్తామన్నారు. సాగర్‌లో 35 వేల ఎకరాలు ఎత్తిపోతల ద్వారా సాగవుతుందని వాటి పూర్తి మరమ్మతు బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. నెల్లికల్లు ఎత్తిపోతలను రూ.200 కోట్లతో రెండేళ్లలో పూర్తి చేసి ఏడు వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే రెండు లక్షల ఎకరాలకు, సాగర్ ప్రజలకు సాగునీరు అందించిన ఘనత తమదని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక ప్రాజెక్టులు కట్టిందన్నారు. పోడుభూముల చట్టం ద్వారా రాష్ట్రంలో 8 లక్షల మందికి లబ్ది చేకూరిందన్నారు. స్వామినాథన కమిషన ఏర్పాటును మోదీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కార్యకర్తలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటానని మంత్రి ఉత్తమ్ అన్నారు. పార్టీ విజయం కోసం కష్టపడి సమన్వయంతో పని చేసి అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. ఈప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉంటానన్నారు.

## నేటితో ముగియనున్న నామినేషన్ల ఘట్టం

**- జోరుగా నామినేషన్ల దాఖలు - ఉధృతంగా ప్రచార హోరు**

**విజయవాడ,ఏప్రిల్24:** సాధారణ ఎన్నికల్లో కీలకమైన నామినేషన్‌ల దాఖలు ఘట్టం గురువారంతో ముగియనుంది. ఈనెల 18నుంచి పక్రియ ప్రారంభమైంది. ఆదివారం మినహా మిగిలిన ఐదు రోజులు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. చివరి రెండు రోజులైన బుధ, గురువారాల్లో పెద్దసంఖ్యలో దాఖలు కానున్నాయి. వైసిపి, టీడీపీ,జనసేన, బిజెపి అభ్యర్థులు ఇప్పటికే భారీ ర్యాలీలు, సభలతో నామినేషన్లు వేశారు. చివరి రోజు కావడంతో కొందరు గురువారం నామినేషన్‌ల కార్యక్రమం నిర్వహించనున్నారు. మంగళవారం నాడు జనసేనాని పవన్ కళ్యాణ్‌అట్టహాసంగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా కూటమి పార్టీల కార్యకర్తలు, నాయకులతో భారీ ర్యాలీలకు ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రచారం ముమ్మరంనామినేషన్‌ల దాఖలు ఘట్టం ముగింపు దశకు చేరుకోవడంతో ఆయా పార్టీలఅభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మరోవైపు వైసీపీ నుంచి పార్టీలోకి వచ్చే వారిని చేర్చుకోవడాన్ని ఉధృతం చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఊరూరా పర్యటిస్తున్నారు. నామినేషన్‌ల ర్యాలీ, సభల ఏర్పా ట్లు చేసుకొంటూనే మరోవైపు పార్టీలో చేరేవారిని స్వాగ తించి చేర్చుకోవడంలో బిజీగా ఉన్నారు.అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ టీడీపీలోకి భారీగా వైసీపీ నుంచి నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారు. నిత్యం ప్రతి నియోజకవర్గంలో మండల స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు వైసీపీలో క్రియాశీలకంగా పనిచేసే అనేకమంది వచ్చి సైకిలెక్కుతుండటంతో ఇటు టీడీపీ అభ్యర్థులు, అటు కేడర్‌లో ఉత్సాహం కనిపిస్తోంది.

## పోలీస్ కస్టడీకి రాయిదాడి నిందితుడు

విజయవాడ,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): సీఎం జగన్‌పై రాయి దాడి కేసులో నిందితుడు సతీష్‌ను కస్టడీకి ఇచ్చేందుకు కోర్టు అనుమతించింది. మూడు రోజుల పోలీస్ కస్టడీకి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయవాది సమక్షంలో విచారించాలని స్పష్టం చేసింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారణ జరపవచ్చని న్యాయస్థానం ఉత్తర్వుల్లో పేర్కొంది. గురువారం నుంచి శనివారం వరకు నిందితుడిని పోలీసులు విచారించనున్నారు. సతీష్ ప్రస్తుతం విజయవాడలోని జిల్లా జైలులో ఉన్నాడు.

## దివ్యాంగురాలిపై దుండగుడి అత్యాచారం

**తిరుపతి,ఏప్రిల్24:** ఓ దివ్యాంగురాలిపై అత్యాచారం జరిగిన ఘటన బుధవారం చౌడేపల్లి మండలంలో జరిగింది. చౌడేపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు (54) ఇంట్లో ఒంటరి జీవితం గడుపుతోంది. అదే గ్రామానికి చెందిన రాము (44) నిన్న అర్ధరాత్రి ఇంటిలోకి ప్రవేశించడంతో ఆమె కేకలు వేసింది. ఘటనపై బాధితురాలి కుటుంబీకులు చౌడేపల్లి ఎస్సై ప్రతాపరెడ్డికి ఫిర్యాదు చేశారు. దివ్యాంగురాలిని వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు.

# ఈ పుట్టినరోజు ఎంతో స్పెషలంటున్న సచిన్



భారతదేశ దిగ్గజ క్రీడాకారులలో ఒకరైన సచిన్ టెండూల్కర్51 ఏడాదిలో అడుగుపెట్టాడు. క్రికెట్ చరిత్రలో తనకంటూ ఇమేజ్ ని క్రియేట్ చేసుకుని ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచాడు సచిన్. 'మాస్టర్ బ్లాస్టర్' గా క్రికెట్ అభిమానులను ఎంతగానో అలరించాడు. సోషల్ మీడియా వేదికగా సచిన్ టెండూల్కర్ కి క్రీడారంగం వైపు నుండి, అలాగే రాజకీయ రంగం వైపు నుండి కూడా పెద్ద ఎత్తున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ప్రముఖులు. ఇక ప్రపంచవ్యాప్తంగా సచిన్ అభిమానులు కూడా సోషల్ మీడియా ద్వారా ఆయనకు పెద్ద ఎత్తున పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్నారు. ఇకపోతే తాజాగా ఆయన కార్యక్రమంలో పాల్గొన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ వీడియో విశేషాలు చూస్తే.. తనకి అందరికంటే ముందు శుభాకాంక్షలు తెలిపిన వారి గురించి ఆయన ప్రత్యేకంగా పోస్ట్ చేయడం విశేషం. సచిన్ భార్య అంజలితో కలిసి 'సచిన్ టెండూల్కర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఆయన పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి మాట్లాడుతూ.. నేను ఈ పుట్టినరోజును చాలా విభిన్నంగా చేసుకోవడం చాలా బాగుందని., ఫౌండేషన్ మద్దతుతో ఎదుగుతున్న చిన్నారుల మధ్య వేడుకలు చేసుకోవడం అద్భుతంగా భావిస్తున్నట్లు తెలిపాడు. నేడు పిల్లలతో కలిసి ఫుట్బాల్ ఆడానని.. ఎన్నో స్టోరీలు పంచుకున్నానని.. నాకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మీరే ఫస్ట్ అనుకుంటా అని తెలిపారు. ఇక పుట్టినరోజు వేడుకలు విభిన్నంగా జరగడంతో ఇలాంటి అనుభూతితో ఈ పుట్టినరోజు ఎంతో ప్రత్యేకంగా మారిపోయింది అంటూ సచిన్ తన ఇంస్టాగ్రామ్ ద్వారా వీడియోను షేర్ చేశాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# స్టోయినిస్ కొత్త చరిత్రను లిఖించాడు



లక్నో సూపర్‌జెయింట్స్ పేసర్ మార్కస్ స్టోయినిస్ కొత్త చరిత్రను లిఖించాడు. 13 ఏళ్ల రికార్డును కూడా బద్దలు కొట్టడం విశేషం. ఈ మ్యాచ్‌లో మూడో స్థానంలో వచ్చిన స్టోయినిస్ 63 బంతుల్లో 124 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ అజేయ సెంచరీతో స్టోయినిస్‌కు ప్రత్యేక రికార్డ్ ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 39వ మ్యాచ్‌లో మార్కస్ స్టోయినిస్ తుఫాన్ సెంచరీ ఐపీఎల్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ తరఫున రుతురాజ్ గైక్వాడ్ (108) సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఈ సెంచరీ సాయంతో సీఎస్‌కే జట్టు 20 ఓవర్లలో 210 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించిన లక్నో సూపర్ జెయింట్స్ తరఫున మార్కస్ స్టోయినిస్ మెరుపు బ్యాటింగ్ చేశాడు. ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన స్టోయినిస్ (124) అజేయ శతకం సాధించి లక్నో సూపర్‌జెయింట్స్ జట్టుకు విజయాన్ని అందించాడు.ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మార్కస్ స్టోయినిస్ 124 పరుగులతో సరికొత్త చరిత్ర సృష్టించాడు. అంటే ఐపీఎల్‌లో ఛేజింగ్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా స్టోయినిస్ రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు పాల్ వాల్తాటి పేరిట ఉండేది. 2011లో %జూఖ%పై పంజాబ్ కింగ్స్ తరఫున ఆడిన పాల్ వాల్తాటి 63 బంతుల్లో 120 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇప్పుడు ఈ రికార్డును స్టోయినిస్ చెరిపేశాడు. చెన్నై సూపర్ కింగ్స్‌పై 63 బంతులు ఎదుర్కొన్న మార్కస్ స్టోయినిస్ 6 భారీ సిక్సర్లు, 13 ఫోర్లతో అజేయంగా 124 పరుగులు చేసి ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగుల యంత్రంగా నిలిచాడు. దీంతో గత 13 ఏళ్ల రికార్డును చెరిపేయడంలో స్టోయినిస్ సఫలమయ్యాడు.

# మరో ఉత్కంఠ పోరుకు రంగం సిద్ధం

## ఆర్సీబీతో నేడు తలపడనున్న సన్‌రైజర్స్



ఐపీఎల్ 2024 41వ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనున్నాయి. గురువారం జరిగే ఈ మ్యాచ్ ఆర్సీబీకి ఎంతో కీలకం కానుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకోవచ్చు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో మరోసారి రికార్డుల పోరుకు రంగం సిద్ధమైంది. గురువారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో జరగనున్న ఐపీఎల్ 41వ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. విశేషమేమిటంటే.. మ్యాచ్ ప్రథమార్థంలో ఆర్సీబీపై 287 పరుగులు చేసి సన్‌రైజర్స్ సరికొత్త చరిత్రను లిఖించింది. ఈ లక్ష్యాన్ని ఛేదించలేకపోయిన ఆర్సీబీ బ్యాట్స్‌మెన్స్ 262 పరుగులు మాత్రమే చేసింది. ఇప్పుడు రెండు జట్లు మళ్లీ తలపడేందుకు సిద్ధమయ్యాయి. గత మ్యాచ్‌లో ఇరు జట్లు మొత్తం 549 పరుగులు చేయడంతో ఈ మ్యాచ్‌లోనూ పరుగుల వర్షం కురిసే అవకాశం ఉంది. ఆర్సీబీతో జరిగిన గత మ్యాచ్‌లో ఎస్‌ఆర్‌హెచ్ 22 సిక్సర్లు కొట్టడం విశేషం. అలాగే ఈ మ్యాచ్‌లో మొత్తం 81 బౌండరీలు నమోదయ్యాయి.ప్రస్తుతం బ్యాటర్ల స్వర్గధామంగా మారిన హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో ఎస్‌ఆర్‌హెచ్ జట్టుతో ఆర్సీబీ జట్టు తలపడనుంది. అందువల్ల ఈ మ్యాచ్‌లోనూ సిక్స్-ఫోర్ల వర్షం కురిసే అవకాశం ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు ఇప్పటి వరకు 24 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. ఈ క్రమంలో ఎస్‌ఆర్‌హెచ్ జట్టు 13 సార్లు విజయం సాధించింది. ఇప్పుడు ఆర్సీబీ 10 మ్యాచ్‌ల్లో మాత్రమే గెలిచింది. కొన్ని కారణాల వల్ల మరో మ్యాచ్ రద్దయింది. ఇక్కడ ఎస్‌ఆర్‌హెచ్ జట్టు పటిష్టంగా కనిపిస్తున్నప్పటికీ, ఆర్సీబీ గత మ్యాచ్‌లో గొప్ప పోటీని ఇచ్చింది. అందువల్ల ఈ మ్యాచ్‌లోనూ ఇరు జట్ల నుంచి ఉత్కంఠ పోరును ఆశించవచ్చు.

# ఉచిత ఆధార్ కార్డ్ కోసం పరుగులు తీసిన డేవిడ్ వార్నర్




కరోనా మహమ్మారి సమయంలో ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ చేసిన సందడి అంతాఇంతా కాదు. తెలుగు, హిందీ సినిమా పాటలకు రీల్స్ చేస్తూ అందరిని అలరించాడు. ట్రెండ్‌కు తగ్గట్టుగా హీరోలను అనుకరిస్తూ.. చేసే ఫన్నీ వీడియోలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీమంతుడు, అలా వైకుంఠపురంలో, పుష్ప, ఆర్‌ఆర్‌ఆర్, డీజే టిల్లు తదితర సినిమాల రీల్స్ ద్వారా అతడు చాలా ఫేమస్ అయ్యాడు. గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడిన దేవ్ భాయ్.. ఈ రీల్స్‌తో తెలుగు వారికి మరింత దగ్గరయ్యాడు. తాజాగా వార్నర్‌కు సంబంధించిన మరో వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజాగా అరుణ్‌జైట్లీ మైదానంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌తో హోస్ట్ మాట్లాడాడు. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ షేర్ చేసిన వీడియోలో వార్నర్ హిందీలో మాట్లాడటం విశేషం. వీడియోలో హోస్ట్ ఇచ్చిన అని ఆఫర్‌లను తిరస్కరించిన వార్నర్.. ఉచిత ఆధార్ కార్డ్ అనగానే పోదాం పదా అంటూ పరుగులు తీశాడు. సినిమాకు వెళ్దామని హోస్ట్ అడగ్గా.. రాలేనని వార్నర్ చెప్పాడు. ఫ్రీ భోజనం అని చెప్పినా.. వద్దన్నాడు. 'అక్కడ ఆధార్ కార్డు ఉచితంగా ఇస్తున్నారు' అని అనగానే.. 'చలో చలో ' అంటూ హోస్ట్‌ను ఎత్తుకుని వార్నర్ పరుగెత్తాడు. ఈ వీడియోను ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా.. నెట్టింట దూసుకుపోతోంది. వీడియో చూసిన అందరూ తెగ నవ్వుకుంటున్నారు. భారత్ అంటే తనకు ఎంత ప్రేమో డేవిడ్ వార్నర్ పలు మార్లు చెప్పిన విషయం తెలిసిందే. తాను ఇండియన్ సిటిజన్ షిప్ కోసం ప్రయత్నిస్తున్నట్లు ఫన్నీగా పేర్కొన్నాడు. హైదరాబాద్ నగరంలో దేవ్ భాయ్ ఆటోలో చక్కర్లు కొట్టిన విషయం తెలిసిందే. 2016లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు వార్నర్ టైటిల్ అందించాడు. ప్రస్తుతం ఢిల్లీకి ఆడుతున్న అతడు.. గాయం కారణంగా కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యాడు.

# బంగారం ధరలకు స్వల్పంగా బ్రేక్

## అతర్జాతీయ ప్రభావంతో దిగివచ్చిన రేట్లు



**న్యూఢిల్లీ,ఏప్రిల్24:** బంగారం కొనుగోలుదారులకు కొంత ఊరట దక్కింది. ఇన్నాళ్లూ భారీగా పెరిగిన బంగారం ధరకు కాస్త బ్రేక్ పడింది. అంతర్జాతీయంగా గిరాకీ తగ్గడంతో పసిడి ధర దిగి వచ్చింది. అంతర్జాతీయ విపణిలో బంగారం ధర క్షీణించడంతో దేశీయంగా వెయ్యి రూపాయలకు పైనే తగ్గింది. మంగళవారం రాత్రి 8 గంటల సమయానికి బులియన్ మార్కెట్లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి (24 క్యారెట్లు) ధర రూ.74,300గా (పన్నులు కలుపుకొని) ఉంది. వెండి కిలో ధర సైతం రూ.2 వేల వరకు తగ్గింది. 83,300 వద్ద కొనసాగుతోంది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్సు 2322 డాలర్లుగా ఉంది. ఒక్కరోజులోనే దాదాపు 50 డాలర్లకు పైగా తగ్గింది. పశ్చిమాసియాలో ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలు ఇటీవల పసిడి ధరలకు రెక్కలు రావడానికి కారణమయ్యాయి. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి బంగారంవైపు మదుపరులు దృష్టి సారించారు. ప్రస్తుతం ఘర్షణలు తగ్గుముఖం పట్టడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరికొంత కాలం పాటు అధిక వడ్డీ రేట్లను కొనసాగించే అవకాశాలు కనిపిస్తుండడంతో పసిడికి గిరాకీ తగ్గింది. రిస్క్‌తో కూడిన పెట్టుబడిన సాధనాల వైపు మదుపరులు పెట్టుబడులు మళ్లిస్తుండడం, గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణకు ట్రేడర్లు మొగ్గు చూపడంతో బంగారం ధర తగ్గడానికి కారణమని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీలో సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు.

# కొటక్ మహీంద్రా బ్యాంక్‌కు షాక్ ఇచ్చిన ఆర్‌బీఐ..




కొటక్ మహీంద్రా బ్యాంకుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బుధవారం షాక్ ఇచ్చింది. ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ మార్గాల ద్వారా కొత్త కస్టమర్లను చేర్చుకోవడంపై ఆంక్షలు విధించింది. అదే సమయంలో క్రెడిట్‌కార్డుల జారీని తక్షణం నిలిపివేయాలని ఆదేశించింది. ప్రస్తుతం ఉన్న క్రెడిట్‌కార్డులతో పాటు ఖాతాదారులకు సేవలు యథావిధిగా కొనసాగించవచ్చని ఆర్‌బీఐ చెప్పింది. కొటక్ మహీంద్రా బ్యాంక్ ఐటీ రిస్క్ మేనేజ్‌మెంట్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్‌లో లోపాలను గుర్తించిన తర్వాత చర్యలు చేపట్టినట్లు ఆర్‌బీఐ పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఐటీ ఆడిట్‌లో గుర్తించిన లోపాల ఆధారంగా చర్యలు తీసుకున్నట్లు ఆర్‌బీఐ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆయా లోపాలు, సమస్యలను పరిష్కరించడంలో బ్యాంక్ విఫలమైందని ఆర్‌బీఐ పేర్కొంది.బ్యాంక్ ఐటీ ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్, ప్యాచ్ అండ్ ఛేంజ్ మేనేజ్‌మెంట్, యూజర్ యాక్సెస్ మేనేజ్‌మెంట్, వెండర్ రిస్క్ మేనేజ్‌మెంట్, డేటా సెక్యూరిటీ, డేటా లీక్‌లను ప్రివెన్షన్‌లో స్ట్రాటజీ లోపభూయిష్టంగా ఉందని ఆర్‌బీఐ ప్రకటనలో పేర్కొంది. బ్యాంకు ఐటీ రిస్క్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ గవర్నెన్స్ విషయంలో రెండు సంవత్సరాలు మార్గదర్శకాలు పాటించలేదని తెలిపింది. ఈ క్రమంలో బ్యాంకుపై చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌బీఐ పేర్కొంది. ఇకపై బ్యాంకు ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ ఛానెల్స్ ద్వారా కొత్త కస్టమర్లను చేర్చుకోవడంతో పాటు కొత్త క్రెడిట్ కార్డులను జారీ చేయడం నిలిపివేయాలని ఆదేశించినట్లు పేర్కొంది. అయితే, ప్రస్తుతం ఉన్న క్రెడిట్ కార్డు వినియోగదారులతో పాటు ఇతర వినియోగదారులకు గతంలో మాదిరిగానే సేవలు అందించవచ్చని ఆర్‌బీఐ ప్రకటనలో స్పష్టం చేసింది.

# ఎల్‌ఐసీలో వాటా విక్రయానికి కేంద్రం రెడీ.. జీఐసీలో కూడా..?!




ఒకవైపు దేశమంతా సార్వత్రిక ఎన్నికల హడావుడి కొనసాగుతుండగా.. సందిట్లో సడేమియా అన్నట్లు కేంద్ర ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల ఉపసంహరణకు పావులు కదుపుతోంది. ప్రత్యేకించి జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేసన్ ఆఫ్ ఇండియా (జీఐసీ), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్‌ఐసీ)ల్లో మైనారిటీ వాటాను విక్రయించాలని తలపోస్తున్నట్లు సమాచారం. సరైన ఇన్వెస్టర్ దొరికిన తర్వాత రెండు సంస్థల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో మైనారిటీ వాటా విక్రయించడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తున్నది. షేర్ల విలువ ఆధారంగా జీఐసీలో 10 శాతం వాటాను కేంద్రం విక్రయిస్తుందని ఓ అధికారి చెప్పారు. జీఐసీలో 10 శాతం వాటా విక్రయం ద్వారా రూ.5700 కోట్ల నిధులు సమీకరించాలని ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నట్లు సమాచారం. జీఐసీలో వాటాల విక్రయానికి నిర్వహించిన రోడ్ షోల్లో సానుకూల స్పందన వచ్చిందని ఓ ప్రభుత్వాధికారి చెప్పారు. గత ఆరు నెలల్లో జీఐసీ షేర్లు సుమారు 45 శాతం పెరిగాయి.ఇక భారతీయ జీవిత బీమా సంస్థలోనూ వాటాల విక్రయానికి కేంద్రం సిద్ధమైందని అధికార వర్గాలు తెలిపాయి. 2022లో దేశీయ స్టాక్ మార్కెట్లో ఎల్‌ఐసీ లిస్టయినప్పటి నుంచి ఏడేండ్లలో పది శాతం, పదేండ్లలో 25 శాతం వాటా విక్రయించాలని కేంద్రం తలపోస్తున్నది. గత ఆరు నెలల్లో ఎల్‌ఐసీ షేర్ 58 శాతం పుంజుకున్నది. శుక్రవారం మార్కెట్ల ట్రేడింగ్ లో ఎల్‌ఐసీ షేర్ రూ.973 వద్ద ముగిసింది.

# రెండేండ్లలో దేశంలో ఎయిర్ ట్యాక్సీలు..

## ఆర్చర్ ఏవియేషన్‌తో ఇండిగో జట్టు



రెండేండ్లలో భారత్‌లో ఎయిర్ ట్యాక్సీ సేవలు అందుబాటులోకి రానున్నాయి. అమెరికాలోని ఆర్చర్ ఏవియేషన్, దేశీయ విమానయాన సంస్థ ఇండిగో పేరెంట్ సంస్థ ఇంటర్ గ్లోబ్ కలిసి భారత్‌లో 'ఎయిర్ ట్యాక్సీ' సేవలు ప్రారంభించనున్నాయి. ఇందుకోసం గతేడాది ఈ రెండు సంస్థల మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఇందుకు 200 ఎలక్ట్రిక్ వెర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ ఎయిర్ క్రాఫ్టులను పంపిణీ చేయనున్నది. 2026 నాటికి ఈ ఎయిర్ ట్యాక్సీ సేవలు ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ఎయిర్ ట్యాక్సీలో పైలట్ తోపాటు నలుగురు ప్రయాణం చేయొచ్చు. హెలికాప్టర్ లాగే పని చేసినా.. అతి తక్కువ శబ్దంతో ప్రయాణిస్తాయి. ఒక్కో ఎయిర్ క్రాఫ్ట్ సుమారు 100 కోట్ల డాలర్లు ఉంటది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు నగరాల్లో ఎయిర్ ట్యాక్సీ సేవలు ప్రారంభించాలని ఇండిగో భావిస్తున్నది. ఇందుకోసం తొలుత అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ నుంచి వచ్చే ఏడాదికి సర్టిఫికెట్ పొందితే, అటుపై డీజీసీఏ సర్టిఫికేషన్ ప్రక్రియ మొదలవుతుందని ఆర్చర్ ఏవియేషన్ ఫౌండర్ ఆడం గోల్డ్ స్టెయిన్ చెప్పారు.

# లవ్‌మీ చిత్రం విడుదల వాయిదా




టాలీవుడ్ యువ నటులు ఆశిష్, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'లవ్‌మీ'. 'ఇఫ్ యు డేర్' ఉపశీర్షిక. దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహిస్తున్నాడు. ఓ కుర్రాడు దెయ్యాన్ని ప్రేమించాలనుకుంటే ఎలా ఉంటుంది..ఏమవుతుందనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది.

ఇప్పటికే మూవీ నుంచి టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదట ఏప్రిల్ 27న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుకోని కారణాల వల్ల సినిమా తేదీ వాయిదా పడింది. ఇప్పుడు తాజాగా మరో కొత్త విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మే 25న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రానికి కెమెరా: పీసీ శ్రీరామ్, సంగీతం: కీరవాణి, నిర్మాణ సంస్థ: దిల్‌రాజు ప్రొడక్షన్స్.ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో ఎన్నికల హంగామా, విపరీతమైన ఎండలు, దానికి తోడు ఐపీఎల్ క్రికెట్ మ్యాచులు ఒక దానితో పోటీ పడి మరోటి ఇలా చాలా అడ్డంకులు ఎదురవుతుండడంతో సినిమా చూడటానికి ప్రేక్షకులు వస్తారా అని చిన్న సందేహంతో వాయిదా వేసినట్టుగా తెలుస్తోంది. ఈ హడావుడి అంతా ముగిశాక మే 25న లవ్ మీ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

# కార్తీ సర్దార్‌కు సీక్వెల్




పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో కార్తీ హీరోగా ద్విపాత్రాభినయం చేసిన చిత్రం 'సర్దార్'. 2022లో విడుదలై సూపర్ హిట్ జాబితాలో నిలిచింది. వసూళ్ల పరంగా రూ.100 కోట్లు సాధించింది. మినరల్ వాటర్ పేరుతో విక్రయించే తాగునీటిలో ఉండే శరీరానికి హాని కలిగించే అంశాలు, వాణిజ్య పరమైన రాజకీయాలను దర్శకుడు కళ్ళకు కట్టినట్టు చూపించారు. ఇందులో హీరో కార్తీ పోలీస్ ఆఫీసర్‌గా, రా ఏజెంట్‌గా నటించి, ప్రేక్షకుల మనసులను గెలుచుకున్నారు. యాక్షన్, థ్రిల్లర్ కోణంలో సాగిన ఈ చిత్రంలో రజీషా విజయన్, రాశీఖన్నా, లైలా,చుంకీపాండే ప్రధాన పాత్రలను పోషించగా జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం సమకూర్చారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సీక్వెల్ సర్దార్ 2 రూపొందనుంది. కార్తీజన్మదినం సందర్భంగా మే 25న ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. దీపావళికి ఫస్ట్ లక్ రిలీజ్ చేసి వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ దఫా సినిమాలో డ్రగ్స్ అక్రమ రవాణాను ప్రధానాంశంగా చేసుకుని 'సర్దార్-2'ను తెరకెక్కించాలని దర్శకుడు పీఎస్ మిత్రన్ ప్లాన్ చేసినట్టు సమాచారం. ముఖ్యంగా సమాజానికి, యువతకు మాదకద్రవ్యాలు ఏ విధంగా హాని కలిగిస్తున్నాయే అంశంతో యవతలో చైతన్యం, అవగాహన కల్పించేలా ఈ కథను సిద్ధం చేసినట్టు తెలుస్తుంది. అయితే, ఈ ప్రాజెక్టుపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.

# దేవరకొండతో ప్రశాంత్ నీల్ భేటీ

## సినిమా కోసమేనా అన్న ఊహాగానాలు



కెరీర్ పరంగా బిగ్గెస్ట్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల 'ఫ్యామిలీస్టార్'గా ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయారు. ప్రస్తుతం ఆయన దృష్టి గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్‌పైనే ఉంది. ఇదిలా ఉండగా, ఇటీవల హైదరాబాద్ వచ్చిన ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ ఆయన్ని కలిశారు. దీంతో వీరిద్దరి కాంబోలో కొత్త ప్రాజెక్ట్ ఉండొచ్చని పలు కథనాలు చక్కర్లు కొట్టాయి. అయితే, అందులో నిజం లేదని వాళ్ల టీమ్స్ క్లారిటీ ఇచ్చాయి.'సలార్'తో గతేడాది విజయాన్ని అందుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ప్రభాస్ హీరోగా నటించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ఘన విజయాన్ని అందుకుంది. దీనికి సీక్వెల్‌గా 'సలార్ శౌర్యంగపర్వం' రూపుదిద్దుకోనుంది. ఎపిక్ యాక్షన్ మూవీగా సిద్ధం కానున్న ఈ ప్రాజెక్ట్‌లో విజయ్ దేవరకొండ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. 'సలార్ 2' చివర్లో కనిపిస్తారని.. ఆయన రోల్ సినిమాలో ఆసక్తిగా ఉండనుందని టాక్. దీనిపై టీమ్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో వీరిద్దరూ కలిసింది కొత్త సినిమా కోసం కాదని.. 'సలార్ 2' కోసమేనని పలువురు అంటున్నారు.

# విశ్వక్‌సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి



టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే గామి సినిమాతో హిట్ కొట్టిన ఈ కుర్ర హీరో తాజాగా మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. విశ్వక్‌సేన్ ప్రధానపాత్రలో వస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఈ మూవీకి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను తెలంగాణ లోక్‌సభ ఎన్నికల అనంతరం మే 17న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా టీజర్‌ను ఏప్రిల్ 27 సాయంత్రం 4.01 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విశ్వక్‌సేన్ మరోవైపు ÷ూ10లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# దీపక్ పరంబోల్‌తో అపర్ణాదాస్ ఏడడుగులు

'ఆదికేశవ'తో తెలుగువారికి సుపరిచితురాలైన నటి అపర్ణాదాస్. హీరో సోదరి పాత్రలో నటించి, ఇక్కడి ప్రేక్షకులను అలరించారు. తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 'మంజుమ్మెల్ బాయ్స్'తో ఇటీవల విజయాన్ని అందుకున్న మలయాళీ నటుడు దీపక్ పరంబోల్‌తో ఆమె ఏడడుగులు వేశారు.

కేరళలోని గురువాయూర్ దేవాలయంలో బుధవారం ఉదయం వీరి పెళ్లి ఘనంగా జరిగింది. ఇరు కుటుంబాల పెద్దలు, సన్నిహితులు ఈ వేడుకకు హాజరయ్యారు. దీనికి సంబంధించిన ఓ ఫొటో తాజాగా నెట్టింట వైరల్‌గా మారింది. నెటిజన్లు కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. 'నాన్ ప్రకాశన్'తో నటిగా తెరంగేట్రం చేశారు అపర్ణాదాస్. 2019లో విడుదలైన 'మనోహరమ్' హీరోయిన్‌గా ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే దీపక్ పరంబోల్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారి.. పెద్దల అంగీకారంతో ఇప్పుడు పెళ్లి చేసుకున్నారు. 2023లో విడుదలైన 'డాడా' అపర్ణాదాస్ కెరీర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఆమె మలయాళంలో తెరకెక్కుతోన్న 'ఆనంద్ శ్రీబాల' కోసం వర్క్ చేస్తున్నారు.

# మధ్యతరగతి తండ్రి కథ



రాజారవీంద్ర ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'సారంగదరియా'. పద్మారావు అబ్బిశెట్టి దర్శకుడు. ఉమాదేవి, శరత్‌చంద్ర నిర్మాతలు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు చివరి దశలో ఉన్నాయి. మే నెలలో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రమోషన్‌లో భాగంగా ఈ చిత్రం టీజర్‌ని శుక్రవారం విడుదల చేశారు. హీరో శ్రీవిష్ణు టీజర్‌ని విడుదల చేసి చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు.ఇది పక్కా కుటుంబకథాచిత్రమని టీజర్ చెప్పకనే చెబుతున్నది. దర్శకుడు మాట్లాడుతూ 'ఓ మధ్య తరగతి తండ్రి కథ ఇది. భార్య, ఇద్దరు కొడుకులు, కూతురుతో సంసారాన్ని పరువుగా నెట్టుకొస్తున్న అతనికి తన బిడ్డలవల్లే ఇబ్బందులు ఎదురవుతాయి. సమాజం తనని నిలదీసే పరిస్థితులు ఉత్పన్నమవుతాయి. అప్పుడు ఆ తండ్రి ఏం చేశాడు?.. కుటుంబాన్ని ఎలా కాపాడుకున్నాడు? అనే ప్రశ్నలకు సమాధానం ఈ సినిమా.మధ్య తరగతి ఎమోషన్సే ఈ సినిమాకు ప్రధానబలం' అని చెప్పారు. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు. శ్రీకాంత్ అయ్యంగార్, శివ చందు, యశస్విని, మొయిన్, మోహిత్, నీల, కాదంబరి కిరణ్, మాణిక్‌రెడ్డి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సిద్ధార్థ్ స్వయంభు, సంగీతం: ఎం.ఎ.బెనెజర్ పాల్.

# పొడవాటి జుట్టు..గడ్డంతో మహేశ్ బాబు

## టీమ్‌తో దుబాయ్ నుంచి తిరిగి వచ్చిన జక్కన్న



పొడవాటి జుట్టు, గడ్డంతో.. సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవంటే నమ్మాలి. 'గుంటూరు కారం' తర్వాత మహేష్ బాబు చేస్తున్న సినిమా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళితో ఉండబోతోన్న విషయం తెలిసిందే. ఎంబి29గా తెరకెక్కనున్న ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల నిమిత్తం దుబాయ్ వెళ్లిన టీమ్.. తిరిగి హైదరాబాద్ చేరుకుంది. దీనికి సంబంధించిన వీడియోలో మహేష్ బాబు లుక్ వైరలవుతోంది. పొడవాటి జుట్టు, గడ్డంతో.. సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మహేష్ బాబు చేస్తున్న సినిమా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళితో ఉండబోతోన్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ ఎంబిగా గా తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించి టీమ్ కసరత్తులు మొదలయ్యాయి. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులను టీమ్ వేగవంతం చేసింది. ఈ ప్రీ ప్రొడక్షన్ పనుల నిమిత్తం రీసెంట్‌గా టీమ్ దుబాయ్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆ పనులను ముగించుకుని ప్రస్తుతం టీమ్ అంతా హైదరాబాద్ వచ్చేశారు.

# హాట్ బ్యూటీ సన్నీ లియోన్..మందిర



బాలీవుడ్ హాట్ బ్యూటీ సన్నీ లియోన్‌కు టాలీవుడ్‌లో కూడా మంచి ఫాలోయింగ్ ఉంది. ఎప్పుడు తనదైన ఫోటో షూట్స్‌తోషేక్ చేసే పనిలో ఉంటుంది. అపుడప్పుడు కుర్రాళ్లను షాక్ కు గురి చేసేలా చేస్తోంది. అంతేకాకుండా..సన్నీ లియోన్ హిందీ,తెలుగు,తమిళ, మలయాళ,కన్నడ భాషల్లో మూవీస్, షోస్, ఐటెం సాంగ్స్ చేస్తూ బిజీగా ఉంది. తెలుగులో మంచు మనోజ్ కరెంట్ తీగ, రాజశేఖర్ గరుడవేగా, మంచు విష్ణు జిన్నా మూవీస్‌లో నటించింది. ఇదిలా ఉంటే..ప్రస్తుతం సన్నీ లియోన్ తెలుగులో ఓ సినిమా చేస్తోంది.తాజాగా ఈ సినిమాకి సంబంధించిన టైటిల్,ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు.ఈ మూవీకి 'మందిర'అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఇక పోస్టర్ విషయానికి వస్తే..తలపై కిరీటం ధరించి రాజుల కాలం వస్త్రాధారణలో మహారాణిగా సన్నీలియోన్ లుక్ ఆకట్టుకుంటోంది. అయితే సన్నీ మాత్రం నెగెటివ్ షేడ్ రోల్‌లో కనిపించబోతున్నట్లు పోస్టర్ చూస్తుంటే అర్థమవుతోంది. ఈ సినిమాకు ఆర్ యువన్ దర్శకత్వం వహిస్తున్నాడు. మందిర సినిమా విషయానికి వస్తే..సన్నీ లియోన్ ప్రధాన పాత్రలో తమిళంలో 2022లో రిలీజైన ఓ మై ఘోస్ట్‌కు డబ్ వెర్షన్‌గా మందిర తెలుగులో రిలీజ్ కాబోతున్నట్లు సమాచారం. హారర్ కామెడీ కథాంశంతో తెరకెక్కిన ఈ మూవీ ఆడియన్స్ నుంచి డిజాస్టర్ టాక్ మూటగట్టుకున్నది. మొదట పోర్న్‌స్టార్‌గా కెరియర్‌ను స్టార్ట్ చేసిన సన్నీలియోన్..నటిగా బాలీవుడ్‌లో జిస్మ్ 2మూవీతో అడుగుపెట్టి తనకంటూ ఓ ప్రత్యేకత సంపాదించుకుంది. నటిగా, హాట్ స్టార్ గా ఎంతో మంది ఫ్యాన్స్ ను తన చుట్టూ ముడేసుకున్న సన్నీ లియోన్..ప్రస్తుతం సౌత్ సినిమాల్లో కూడా ఫుల్ బిజీ అయిపోయే రోజులు వస్తున్నాయి.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com